Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345


VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

హారిక, హాసిని
కేటరింగ్ & కుకింగ్
బ్రాహ్మణ భోజనాలు
అతి తక్కువ ధరలకే లభించును
All Function Catering (Veg) Order Taken
ప్రొప్రైయిటర్ : సంతోష్ కుమార్
Ph : 8985488221
9014911305
పెదగదిలి, సింహగిరి కోలని, విశాఖపట్నం

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 263 విశాఖపట్నం, 04 ఆగస్టు 2024 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## వ్యవస్థలను 100 రోజుల్లో గాడిన పెడతాం..: చంద్రబాబు



అమరావతి: అక్రమాలకు పాల్పడిన అధికారులను వదిలేది లేదని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వినతులు అన్నింటిని పరిష్కరించడమే తమ లక్ష్యమన్నారు. రెవెన్యూ సంబంధిత సమస్యలపైనే అధికంగా ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఈ సమస్యలకు కారణమైన అధికారులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వైకాపా కారణంగా ప్రతి మండలంలోనూ ఓ భూకుంభకోణం వెలుగు చూస్తోందని తెలిపారు. రికార్డులను కూడా తారుమారు చేశారని చంద్రబాబు ఆరోపించారు.

"రీసర్వే అస్తవ్యస్తంగా జరగడం వల్లే ప్రజలకు ఇబ్బందులు వస్తున్నాయి. ప్రతి జిల్లాలో రెవెన్యూ సంబంధిత ఫిర్యాదుల స్వీకరణకు ప్రాధాన్యం ఇస్తాం. రెవెన్యూ శాఖను గత ప్రభుత్వంలో నిర్వీర్యం చేశారు. మదనపల్లె ఘటనే రెవెన్యూ శాఖ నిర్వీర్యానికి ఉదాహరణ. వ్యవస్థలను 100 రోజుల్లో గాడిన పెడతాం. రెవెన్యూ శాఖను ప్రక్షాళన చేస్తాం. భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుంటాం. సమస్యలను విభాగాల వారీగా విభజించి పరిష్కరిస్తాం. వినతులు ఇచ్చేందుకు అమరావతి రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తాం. నియోజకవర్గాలు, జిల్లాల్లో ఫిర్యాదులు తీసుకునేలా ఏర్పాట్లు చేస్తాం. నా పర్యటనల వల్ల ఎవరూ ఇబ్బందిపడకుండా మార్పులు తెస్తాం. శాఖల వారీగా సమీక్షలు సత్ఫలితాలు ఇస్తున్నాయి" అని చంద్రబాబు తెలిపారు.

## ప్రధాని మోదీతో మస్క్ కుమారులు



టెస్లా అధినేత ఎలాన్ మస్క్ కుమారులతో ప్రధాని నరేంద్ర మోదీ ముచ్చటిస్తున్న పాత ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇందులో మస్క్ కుమారులకు మోదీ కరచాలనం ఇస్తుండగా, మస్క్ చిరునవ్వులు చిందిస్తున్న దృశ్యాలు నెటిజన్లను ఆకర్షిస్తున్నాయి. దీనిపై తాజాగా టెస్లా అధినేత స్పందిస్తూ "భారత ప్రధానితో డామియన్, కైకోట్" అంటూ తన కుమారుల పేర్లు రాసుకొచ్చారు.

కాగా మస్క్‌కు మొత్తం 11 మంది సంతానం. కాగా అతడి మొదటి భార్య(రచయిత్రి) జస్టిన్ మస్క్‌తో ఐదుగురు, సింగర్ గ్రిమ్స్‌తో ముగ్గురు, శివన్ జిలిస్‌తో మరో ముగ్గురు ఉన్నారు. ప్రధానితో ఫొటోలో ఉన్నవారు జస్టిన్ మస్క్ కుమారులు డామియన్, కైకోట్.

సాధారణంగా అధిక సంతానం పర్యావరణానికి హాని కలిగిస్తుందన్న వాదనలను మస్క్ కొట్టిపారేస్తుంటారు. నాగరికతను కాపాడుకోవడానికి ఎక్కువ మంది పిల్లలు ఉండాల్సిన అవసరం ఉందని ఆయన గతంలో పేర్కొన్నారు. జననాల రేటు తగ్గిపోవడం నాగరికత ఎదుర్కొంటున్న అతి పెద్ద ప్రమాదమని ఆందోళన వ్యక్తం చేశారు.

## విశాఖ ఉక్కుపై మోదీ డబుల్ గేమ్ ఆడుతున్నారు: వైఎస్ షర్మిల



కేంద్రంలోని మోదీ సర్కార్ పై ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఫైర్ అయ్యారు. విశాఖ ఉక్కు కర్మాగారంపై ఎక్స్ (ట్విట్టర్) వేదికగా కేంద్ర ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ లేదని బతికించారా? లేక నిధులు ఇవ్వకుండా చంపాలని చూస్తున్నారా? అని ఆమె ప్రశ్నించారు. అమ్మ పెట్టదు అడుక్కు తిననివ్వదు అనే సామెతగా కేంద్రం తీరు ఉందని విమర్శించారు.

ఆరు వేల కోట్ల అప్పుల్లో ఉన్నామని, ఉక్కు తయారీకి ఇక ముడి పదార్థాలు నిండుకున్నాయని, కొనేందుకు చిల్లిగవ్వ కూడా లేదని, ఈ నెల జీతాలు కూడా ఇవ్వడం కష్టమే అంటూ యాజమాన్యం చేతులెత్తేస్తుంటే .. మోదీకి కనీసం చీమ కుట్టినట్లయినా లేదని విమర్శించారు. పోనీ అప్పు తెద్దామా అంటే మూడోసారి గద్దెనెక్కిన మోదీ .. ఆంధ్రుల తలమానికం విశాఖ ఉక్కుపై డబుల్ గేమ్ ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుక్కను చంపాలి అంటే పిచ్చి దానిగా చిత్రీకరించినట్లు.. విశాఖ స్టీల్ కు రూపాయి సహాయం చేయకుండా వెంటిలేటర్ మీదకు నెట్టారని దుయ్యబట్టారు. నిధులు ఇవ్వకుండా సైలెంట్ గా నిర్వీర్యం చేస్తున్నారని పేర్కొన్నారు.

త్వరలోనే ఆదానీ, అంబానీ, జిందాల్ లాంటి వాళ్లకు కట్టబెట్టే ముహూర్తం కూడా ఫిక్స్ చేశారని షర్మిల అన్నారు. ఏపీ బీజేపీ నేతలను, కూటమిలో భాగస్వామ్యం అయిన టీడీపీ, జనసేన పార్టీలను హెచ్చరిస్తున్నాననీ, విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ లేకుంటే .. ప్లాంట్

(మిగతా 2లో)

## జమ్మూకశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు ఈసీ సన్నాహాలు



జమ్ముకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల నగరా మోగనుంది. సుప్రీంకోర్టు ఇచ్చిన సెప్టెంబర్ 30వ తేదీ గడువు లోగా అక్కడ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించేందుకు ఈసీ సన్నద్ధం అవుతోంది. ఈ క్రమంలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన సన్నాహాలను సమీక్షించేందుకు ఈసీ బృందం ఈ నెల 8 నుంచి 10వ తేదీ వరకూ జమ్మూకశ్మీర్ లో పర్యటించనున్నది.

ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్, ఎన్నికల కమిషనర్లు జ్ఞానేష్ కుమార్, ఎస్ఎస్ సంధు పర్యటిస్తారు. రాజకీయ పార్టీల తో తొలుత కమిషన్ సమావేశమవుతుంది. సీఈవో, ఎస్పీఎన్‌వో, సెంట్రల్ ఫోర్సెస్ కోఆర్డినేటర్ తోనూ సమీక్ష

(మిగతా 2లో)

## వైజాగ్ స్కూల్ ఛాంపియన్స్ పిల్లలకు స్ఫూర్తి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అంతర్జాతీయ ఈవెంట్ దర్శకులు వీరు మామ, వండర్ బుక్, ఎస్ ఎస్ ఎల్ ఎస్ క్రియే షన్స్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న విశ్వనాథ్ కాన్వెన్షన్స్ పోర్ట్ స్టేడియంలో టాప్ స్పీకర్, రైమ్స్, డ్యాన్స్, సింగింగ్, క్రియేటివ్ డ్రెస్, డ్రాయింగ్ పోటీలలో అవార్డులు వంటివి ఎల్ కె జీ నుండి 12 వ తరగతి విద్యార్థుల వరకు చేపడుతున్న మెగా ఈవెంట్ లో ప్రతి స్కూల్ నుండి విద్యార్థుల పాల్గొని, ప్రోత్సహించి , వారి లో ఉన్న టాలెంట్ ను పెంచుకునే అవకాశం ఉంటుందని విశాఖ పట్నం పార్లమెంటు సభ్యుడు శ్రీ భరత్ పేర్కొన్నారు. లాసన్స్ బే కాలనీ లో గల క్యాంప్ కార్యాలయంలో గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఈ కార్యక్రమాన్ని తలపెట్టిన నిర్వాహకులు కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం పూర్తి వివరాలకు 7207340513 లో సంప్రదించాలని వీరుమామ తెలిపారు.

## అపోహలు వీడి ప్రజలు అవయవదానానికి ముందుకు రావాలి






**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అపోహలు వీడి అవయవదానానికి అందరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని, ఇతరుల ప్రాణాలను కాపాడాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పిలుపునిచ్చారు. దాతలు సరైన సమయంలో స్పందించక పోవటం వల్ల ఎంతో మంది ప్రాణా లు కోల్పోతున్నారని విచారం వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో 90 వేల మందికి అవయవాలు అవసరం కాగా 923 మందికి మాత్రమే అందించగలిగామని గుర్తు చేశారు. పూర్వ గణంకాలను చూసినట్లయితే సరైన సమయంలో అవయవదానం జరక్క దాదాపు 5 లక్షల మంది వరకు మృత్యువాత పడ్డారని కలెక్టర్ తెలిపారు. ఈ పరిస్థితి మారాలని అందరూ సహృదయంతో ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. సావిత్రిభాయి పూలే ఎడ్యుకేషనల్ ఛారిటబుల్ ట్రస్ట్ కు అనుసంధానమైన ఆల్ ఇండియా బాడీ & డోనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 15వ తేదీ వరకు నిర్వహించ తలపెట్టిన అవయవదాన పక్షోత్సవాలను స్థానిక జీవీఎంసీ పార్కు సమీపంలోని గాంధీ విగ్రహం వద్ద జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ అవయవదాన ఆవశ్యకతను తెలియజేశారు. అవయవదానం వల్ల ఎన్నో ప్రయోజనాలు కలుగు తాయని, మరొకరి ప్రాణాన్ని కాపాడే అద్భుతమైన అవకాశం కలుగు తుందని ఉవాచించారు. దాతలకున్న సందేహాలను నివృత్తి చేసి కౌన్సిలింగ్ ఇవ్వాల్సిన ప్రాథమిక బాధ్యత వైద్యులపై ఉందని పేర్కొన్నారు. దాతలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. అవయదానం వల్ల ఎలాంటి సమస్యలూ రావని, ఇరు వర్గాల

(మిగతా 2లో)

## శ్రీశైల భ్రమరాంబ, మల్లిఖార్జునుడి దర్శించుకున్న నారా భువనేశ్వరి..



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. శ్రీభ్రమరాంబా సమేత మల్లికార్జునస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న నారా భువనేశ్వరికి ఆలయ ఈవో పెద్దిరాజు ఆలయ మర్యాదలతో సాదర స్వాగతం పలికారు. అర్చకస్వాములు స్వామి అమ్మవార్ల విభూతి తిలకం భువనేశ్వరికి అందించగా, నుదిటిన తిలకధారణ చేసుకున్న భువనేశ్వరి రాజగోపురం ముందు భాగంలోని ధ్వజ స్థంభానికి నమస్కరించారు. అనంతరం స్వామివారి గర్భాలయంలో స్వామివారికి రుద్రాభిషేకం

(మిగతా 2లో)

## అవయవ దానంతో పునర్జన్మ




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జాతీయ అవయవ దానం దినోత్సవం పురస్కరించుకుని అఖిల భారత అవయవ దాతల సంఘం ( గోపాల పట్నం) ఆధ్వర్యంలో శనివారం ద్వారకా నగర్ పౌర గ్రంథాలయంలో అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా కేజీ హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి. శివానంద మాట్లాడుతూ, మరణించిన వేరే వ్యక్తి శరీరం ద్వారా జీవించే అవకాశం ఉందని అన్నారు. అవయవదానం ద్వారా వైద్య విద్యార్థులు కి ఎంతో ఉపయోగం ఉంటుంది అన్నారు. చనిపోయిన తరువాత కార్నియా మాత్రమే దానం చేయొచ్చు. బ్రెయిన్ డెడ్ తరువాత అవయవదానం చేయొచ్చు అన్నారు. జాతీయ అవయవ దానం దినోత్సవంగా కేంద్ర ప్రభుత్వం ఆగస్టు 3 వ తేదీన జరుపుకుంటుంది అన్నారు.

మరణం తరువాత కూడా జీవించాలి అంటే అవయవ దానం చేయండి అని కోరారు.

ఏఎంసీ అనాటమీ విభాగ అధిపతి డాక్టర్ రవీంద్ర కిషోర్ మాట్లాడుతూ, అవయవ దానం పట్ల

(మిగతా 2లో)

## మాజీ సీజేఐ ఎన్వీ రమణను కలిసిన మంద కృష్ణ మాదిగ



**న్యూఢిల్లీ, (విశాఖ సమాచారమ్):** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ నేడు సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణను కలిశారు.

ఎన్వీ రమణ సీజేఐగా ఉన్న సమయంలో సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణ వ్యవహారం విచారణకు వచ్చింది. పంజాబ్ ప్రభుత్వం దాఖలు చేసిన కేసును విచారణకు అనుమతించిన జస్టిస్ ఎన్వీ రమణ, ఆ కేసును ఏడుగురు సభ్యుల ధర్మాసనానికి సిఫారసు చేశారు. ఆ తర్వాత ఎస్సీ వర్గీకరణ అంశంపై పలు దఫాలు విచారణ జరిగింది. ఎన్వీ రమణ అప్పట్లోనే పదవీ విరమణ చేయగా... కొన్ని రోజుల కిందటే సుప్రీంకోర్టు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేసుకోవచ్చంటూ చారిత్రాత్మక తీర్పు వెలువరించింది. ఈ నేపథ్యంలో... ఎస్సీ వర్గీకరణ కేసును సుప్రీంకోర్టులో విచారణకు అనుమతించినందుకు నేడు మంద కృష్ణ జస్టిస్ ఎన్వీ రమణను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. సుప్రీంకోర్టులో తమకు న్యాయం జరిగిందని హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా జస్టిస్ ఎన్వీ రమణ స్పందిస్తూ, ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమించిన మంద కృష్ణ మాదిగ బృందాన్ని అభినందించారు.

## (మొదటి పేజీ తరువాయిలు)

**విశాఖ ఉక్కుపై మోదీ డబుల్ గేమ్ ఆడుతున్నారు: వైఎస్ షర్మిల**

బలోపేతంపై మీకు చిత్తశుద్ధి ఉంటే .. తక్షణం ఆర్థిక సహాయం ప్రకటన చేయాలని, కావాల్సిన ముడి పదార్థాలు వెంటనే సమకూర్చాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ప్లాంట్ కు పూర్వ వైభవం తీసుకురావాలని కాంగ్రెస్ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నట్లు షర్మిల ట్వీట్ చేశారు.

**జమ్మూకశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు ఈసీ సన్నాహాలు**

నిర్వహిస్తారు. అలాగే ప్రధాన కార్యదర్శి, డీజీపీ, జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్పీలతో కమిషన్ సమావేశమై ఎన్నికల సన్నాహకాలను సమీక్షిస్తుంది. ఆగస్టు 10న జమ్మూలో పర్యటించి ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలతో సమావేశం అవుతుంది. అనంతరం మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించనుంది.

సీఈసీ రాజీవ్‌కుమార్ 2024 లోక్‌సభ ఎన్నికల ప్రకటనకు ముందు, గత మార్చిలోనూ జమ్మూకశ్మీర్‌లో పర్యటించారు. ఆ సమయంలోనే యూటీలో త్వరలోనే అసెంబ్లీ ఎన్నికలు నిర్వహిస్తామని ప్రజలకు, రాజకీయ పార్టీలకు హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. లోక్‌సభ ఎన్నికల్లో రికార్డు స్థాయిలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోవడంపైనా కమిషన్ సంతృప్తి వ్యక్తం చేసింది.

### అపోహలు వీడి ప్రజలు అవయవదానానికి ముందుకు రావాలి

వారికీ న్యాయం జరుగుతుందని అన్నారు. యాక్సిడెంట్లు జరిగినప్పుడు గానీ, ఇతర సందర్భాల్లో మంచి మనసుతో ముందుకు వచ్చే దాతలకు వైద్యులు పూర్తి సహకారం అందించాలని సూచించారు.

కిడ్నీ ట్రాన్సప్లాంటేషన్ విషయంలో ప్రయివేటు ఆసుపత్రుల్లో కొన్ని ఘటనలు చోటు చేసుకున్నాయని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎక్కడా కూడా అవకతవకలు జరగలేదని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు. జీవన ధాన్ సంస్థ ద్వారా రిజిస్ట్రేషన్ల ప్రక్రియను నిర్వహిస్తూ ఎలాంటి ఇబ్బందుల లేకుండా ప్రయారిటీ బేసిస్ మీద అవయవదాన క్రతువును చేస్తున్నట్లు వివరించారు. దీనిపై ఎవరూ ఎలాంటి సందేహాలు పెట్టుకోరాదని హితవు పలికారు. కార్యక్రమంలో అవయవదాన అవశ్యకతను తెలుపుతూ అందరిచేతా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.

కార్యక్రమంలో కేజీహెచ్ సూపరింటెండెంట్ డా. కె. శివానంద, సావిత్రిభాయి పూలే ఎడ్యుకేషనల్ & ఛారిటబుల్ ట్రస్ట్ చైర్పర్సన్ సీతా మహాలక్ష్మి, అనాటమీ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్లు, వైద్యాధికారులు, నర్సింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

**శ్రీశైల భ్రమరాంబ మల్లిఖార్జునుడి సేవలో నారా భువనేశ్వరి..**

నిర్వహించారు. భ్రమరాంభాదేవి అమ్మవారికి కుంకుమార్చన తదితర ప్రత్యేకపూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీర్వచన మండపంలో ఏఈవో హరిదాస్ స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించి స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని అందించారు. అర్చకులు వేదపండితులు వేదాశీర్వచనలు చేసి తీర్థప్రసాదాలనిచ్చి దీవించారు. నారా భువనేశ్వరితోపాటు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి సతీమణి కూడా ఉన్నారు.

### అవయవ దానంతో పునర్జన్మ

ప్రజల్లో అవగాహన కోసమే ప్రభుత్వం అవయవ దాన దినోత్సవం జరుపుతుంది అన్నారు.

బ్రహ్మకుమారీస్ ప్రతినిధి, సంస్థ ట్రస్టీ రామేశ్వరి (రమ) మాట్లాడుతూ, అవయవ దానం మహోద్యమం గా వృద్ధి చెందింది. మృత్యువు, జననానికి మతం లేదు. చని పొయిన తరువాత కూడా జీవించడానికి అవయవ దానం చేయండి అని కోరారు. మానవతా దృక్పథం తో అవయవ దానం చేయండి అని కోరారు. శరీరం వృధా కాకుండా అవయవ దానం చేయాలి అన్నారు.

రక్త దానం ఉద్యమ కర్త పీ.వినోద్ బాలు మాట్లాడుతూ, ఈ సంస్థ నుంచి స్ఫూర్తి పొందుతూ వుంటాం అన్నారు. రక్త దానం, అవయవదానం ఎంతో గొప్ప దానం అన్నారు. అవయవ దానం వెనుక నిజమైన దైవత్వం ఉంది అన్నారు.

అఖిల భారత అవయవ దాతల సంఘం చైర్ పర్సన్ గూడూరి సీతా మహాలక్ష్మి మాట్లాడుతూ, మరణించినా జీవించండి పేరిట స్టికర్స్ ద్వారా ప్రచారం చేస్తున్నా ము అని తెలిపారు. అన్ని పీ హెచ్ సి లలో కూడా ప్రచారం చేస్తున్నాం. జీవన్ దాన్ వెబ్ సైట్ లో అవయ దానం కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అని తెలిపారు. రెండు రాష్ట్రాల్లో 460 మంది అనాధ విద్యార్థులను దత్తత తీసుకుని చదివిస్తున్నం. బ్రెయిన్ డెడ్ అయిన వారు అవయవ దానం చేయాలి అని కోరారు. మూఢ నమ్మకాలు వదిలి అవయవ దానం కోసం ముందుకు రావాలి అని కోరారు.

సిఐఎస్ఎఫ్ అధికారి డాక్టర్ ఎస్.కరుణ రాజు మాట్లాడుతూ, అవయవదానం పట్ల అవగాహన కోసం పక్షోత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అవయవాల కోసం డిమాండ్ అధికంగా ఉంటుంది అన్నారు. అవయవదానం కోసం ఈ సంస్థ గత 20 ఏళ్లుగా చేస్తున్న సేవలు అమోఘం అపూర్వం అన్నారు. అవయవదానం పరకాయ ప్రవేశం వంటిది అన్నారు. యువత ద్వారానే అవయవ దానం విజయ వంతం అవుతుంది అన్నారు. అవయవ దానం తో పునర్జన్మ వుంటుంది అన్నారు. అవయవ దానం లో ప్రపంచ వ్యాప్తంగా ఉద్యమించాలి ఇందుకు భారత్ ముందు వుంటుంది అన్నారు.

సీనియర్ సిటిజన్ ఫణి మాట్లాడుతూ, అవయవ దానం ఎంతో గొప్ప దానం అన్నారు. తన ఆస్తి పేదలకు దానం చేసి ప్రేమ సమాజంలో వుంటున్నాను అని తెలిపారు. కుటుంబ సభ్యులు కూడా అవయవ దానానికి వెనుకంజ వేసే నేపథ్యంలో ఇతరులు అవయవదానం చేయడం అభినందనీయం అన్నారు. ప్రతి మూడు నెలలకు రక్త దానం చేయవచ్చు అన్నారు.

ఏ ఎం సీ ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ, వినాయకుడు, కన్నప్ప చరిత్రలోనే అవయవదానం వుంది అని గుర్తు చేశారు. సంస్థ కార్యదర్శి ఎస్. బాబూ రావు మాట్లాడుతూ, ర్యాలిలు, అవగాహన సదస్సు విజయ వంతం చేసిన వారికి ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు, అధిక సంఖ్యలో నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# తల్లిపాలతో బిడ్డకు రోగ నిరోధక శక్తి లభిస్తుంది




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** తల్లి పాలతో బిడ్డకు రోగ నిరోధక శక్తి లభిస్తుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో స్థానిక విక్టోరియా ఆసుపత్రిలో శనివారం ఉదయం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన ఆరునెలల వరకూ కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వడం మంచిదన్నారు. బిడ్డ పుట్టిన ఆరునెలల వరకూ బిడ్డకి కావాల్సిన ప్రతీదీ సరైన మోతాదులో తల్లిపాల నుండి లభిస్తుందని, బిడ్డ పుట్టిన దగ్గర నుంచీ బిడ్డకి ఆరునెలలు వచ్చే వరకూ బిడ్డ అవసరాలకి తగినట్లుగా తల్లిపాలలో పోషకాలు కూడా మారుతూ ఉంటాయని పేర్కొన్నారు. బిడ్డ పుట్టిన వెంటనే తల్లికి మొదటి సారిగా వచ్చే పాలని కొలొస్ట్రమ్ అంటారని, ఇది బిడ్డకి చాలా మంచిదన్నారు. ఇందులో ప్రొటీన్ ఎక్కువగా, షుగర్ తక్కువగా ఉంటుందని, బిడ్డకి కావాల్సిన ప్రతీదీ ఈ కొలొస్ట్రమ్ లో ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కొలొస్ట్రమ్ ను ఎలాంటి ఫార్ములా కూడా రీప్లేస్ చేయలేదని, ఇది బిడ్డ జీర్ణ వ్యవస్థను మెరుగు పరిచేందుకు దోహదపడుతుందని అన్నారు. అంతేకాకుండా మొదటి ఆరు నెలలు కేవలం తల్లి పాలు మాత్రమే బిడ్డ తాగినట్లైతే బిడ్డకి అనేక వ్యాధుల నుండి రక్షణ లభిస్తుందని తెలిపారు. చెవి, గొంతు, సైనస్ ఇంఫెక్షన్స్ నుంచి బిడ్డ కొంచెం పెద్దయ్యే వరకూ రక్షణ లభిస్తుందన్నారు. ఈ సమయంలో వివిధ రకాల ఎలర్జీల నుండి డయాబెటీస్ వరకూ తల్లి పాలు బిడ్డకి రక్షణగా నిలుస్తుందని పేర్కొన్నారు. తల్లి పాలలో ఉండే రోగ నిరోధక శక్తి వలన బిడ్డ పుట్టిన మొదటి నెలల్లో బిడ్డకి సోకే వైరస్లు, బ్యాక్టీరియాతో పోరాడే శక్తిని ఇస్తుందని తెలిపారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది బాలింతలకు, చిన్నారులకు అన్ని విధాలుగా తోడ్పాటు అందించాలని, తల్లిపాల శ్రేష్టతను తెలుసుకొని అందరిలో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.

కార్యక్రమంలో ప్రభుత్వ విక్టోరియా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. ప్రసాద్ ఉషా, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. పి. జగదీశ్వరరావు, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖాధికారి డా. జి. జయదేవి, విక్టోరియా ఆసుపత్రి సివిల్ సర్జన్ ఆర్.యమ్.ఓ., డా. పి. రాధారాణి, యస్.యన్.సి.యు. నోడల్ ఆఫీసర్ డా. పి. బింధుమాధవి, పిడియాట్రీషియన్లు డా.యస్ చంద్రశేఖర్, డా. ప్రవీణ, డా. గౌతమీ, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్-2, నర్సింగ్ సిబ్బంది ఇతర నాన్ మెడికల్ సిబ్బంది, ఉమెన్ డెవలెప్మెంట్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ సిబ్బంది పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో సీజనల్ వ్యాధులపై అవగాహన



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** డెంగ్యూ జ్వరం విస్తరిస్తోంది. కొబ్బరి నూనెను మీ మోకాళ్ల నుండి మీ కాలి పాదం వరకు రాయండి. డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు సంబంధిత శాఖ అధికారులు అవగాహన శ్రీ నూకాంబిక ఆలయ సమీపంలో గల మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు డి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇది ఉదయం నుంచి రాత్రి వరకు యాంటీబయాటిక్ పొరలా పనిచేస్తుంది. డెంగ్యూ దోమ మోకాలి ఎత్తు కంటే ఎక్కువ ఎగరదు. ఎవరైనా డెంగ్యూతో బాధపడుతున్నట్లయితే, పచ్చి యాలకుల గింజలను నోటికి రెండు వైపులా ఉంచుకోండి, వాటిని నమలకుండా జాగ్రత్త వహించండి. ఖాళీ నోటిలో ఉంచడం ద్వారా, రక్త కణాలు నార్మల్‌గా మారతాయి మరియు ప్లేట్‌లెట్స్ వెంటనే పెరుగుతాయి. డెంగ్యూ వ్యాధిని 48 గంటల్లో నిర్మూలించవచ్చు సామర్థ్యం మందు దయచేసి ఎవరైనా డెంగ్యూ లేదా సాధారణ జ్వరం కారణంగా ప్లేట్‌లెట్స్ తక్కువగా ఉంటే, హెూమియోపతి ఔషధం ఉంది. యుపటోరియం పర్ఫోయం 200 లిక్విడ్ డైల్యూషన్ హెూమియోపతి ఔషధం. ప్రతి 2-2 గంటలకు సాదా నీటిలో 3 లేదా 4 చుక్కలు వేసి 2 రోజులు మాత్రమే త్రాగాలి. స్వచ్ఛ సర్వేక్షణ విద్యార్థి దశ నుంచి ప్రతి ఒక్కరు అలవర్చుకొని తమ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా సరి చేసుకోవాలన్నారు. సంబంధిత శాఖ అధికారులు, ఇతర ఉపాధ్యాయ ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు. కార్యక్రమంలో 380 మంది పైగా విద్యార్థులు హాజరయ్యారు.

# స్టీల్ ప్లాంట్,ప్రవేటికరణ రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్టీల్ ప్లాంట్, ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటికరణను నిలిపివేయాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద కార్మిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నడుస్తున్న నిరవధిక నిరసన దీక్ష శిబిరం శనివారానికి 1225 వ రోజుకి చేరుకున్నది. ఈ సందర్భంగా పడాల రమణ మాట్లాడుతూగంగవరం పోర్టును ఆదానికి అప్పచెప్పు జగన్ ప్రభుత్వం చేసిన ఒప్పందాన్ని కూటమి ప్రభుత్వం రద్దు చేయించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వాలు స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను రద్దుచేస్తూ ప్రకటించాలని లేని డిమాండ్ చేశారు కార్మిక ఆగ్రహానికి తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు . స్టీల్ ప్లాంట్ కు క్యాప్టివ్ మైన్స్ ను కేటాయించాలని, అనేక వేల కోట్ల రూపాయలు డివిడెంట్ల రూపంలో అనేక సంవత్సరాలుగా పొందినటువంటి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో కేటాయింపులు చేయాలన్నారు. స్టీల్ ప్లాంట్ లో కార్మికులకు ఉద్యోగులకు వేతనాలు చెల్లించలేకపోతున్నామనే పేరిట స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వేరువేరు మోసపూరిత మార్గాలను అనుసరించడాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. స్టీల్ ప్లాంట్ పక్కాన ఉన్నటువంటి అనేక మార్కెట్ యార్డ్ లను ఏ పరిస్థితిలో కూడా లీజు కి ఇవ్వడానికి గాని అమ్మడానికి గాని పూనుకోరాదని కోరారు. స్టీల్ ప్లాంట్ భూములను ప్రభుత్వరంగ లేదా ప్రైవేట్ రంగ పరిశ్రమలకు గాని కంపెనీలకు గాని అప్పజెప్పడానికి వీలులేదని అన్నారు. స్టీల్ ప్లాంట్ మిగులు భూములను నిర్వాసితులకు అప్ప చెప్పాలి తప్ప, ఏ ప్రైవేటు సంస్థలకు గాని వ్యక్తులకు గాని అప్పజెప్పడానికి వీలులేదని డిమాండ్ చేశారు. నిర్వాసితులకు తక్షణమే ఉద్యోగాలు కల్పించాలని కోరారు. పోరాటాన్ని తీవ్రం చేయకపోతే కొత్తగా ఏర్పడిన ప్రభుత్వాలు కూడా మోసపూరితంగా ఏదో ఒక రూపంలో ప్రవేటీకరణకు మార్గాలు వేసే అవకాశం ఉందని వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఏఐటియుసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జీ వామనుమూర్తి . జిల్లా కార్యదర్శి కోటా సత్తిబాబు నాయకులు కే.సత్యనారాయణ కే ఆనందు. ఎన్ మధు. ఎల్.వెంకటేష్ సత్తిరాజు

పి రమణ. నూకరాజు. బంగారు బాబు. ప్రొఫెసర్ సూరప్పుడు ప్రజా గాయకుడు మజ్జి దేవిశ్రీ పాల్గొని సంఘీభావం తెలిపారు.

పంచాంగం
ఆదివారం 04 -08-2024
క్రోధి నామ సంవత్సరము
దక్షిణాయణం, గ్రీష్మరుతువు
ఆషాఢ మాసం

| | |
|---|---|
| తిథి | : బ. అమావాస్య ప. 03.43 |
| నక్షత్రం | : పుష్యమి ప. 01.53 |
| వర్జ్యం | : తె. 03.30 ల 05.11 |

### ఒక జంట పావురాలు ఏడాదిలో ఎన్ని అవుతాయో తెలుసా...?



పావురాలు అంటే చాలా మంది ఇష్టపడతారు. కొందరు ఇళ్లలో పెంచుకుంటూ ఉంటారు కూడా. తెల్లగా మెరిసిపోయే పెంపుడు పావురాల నుంచి బూడిద, నలుపు రంగులు కలసిన అడవి పావురాల దాకా వాటికంటూ కొన్ని ప్రత్యేకతలు ఉన్నాయి. పావురాల గురించి పది ఆసక్తికర సంగతులు తెలుసా?

ఆహారం కోసం కాకుండా వేరే అవసరాలతోనో, ఆసక్తితోనో మనుషులు పెంచుకున్న మొట్టమొదటి పక్షులు పావురాలేనని అంచనా. సుమారు 5 వేల ఏళ్ల కిందటి నుంచే పావురాలతో మనుషులకు కనెక్షన్ ఉన్నట్టు పురాతత్వ శాస్త్రవేత్తలు గుర్తించారు.

పావురాలు మంచి నావిగేటర్లు. అంటే తాను ప్రయాణించే మార్గాలను బాగా గుర్తుంచుకోగలవు. అందుకే పురాతన కాలంలో సందేశాలు పంపడానికి పావురాలను వినియోగించారు.

పావురాలకు సంతాన సామర్థ్యం చాలా ఎక్కువ. ఒక జంట పావురాలు ఏడాదిలో తమ సంతతిని 40, 50 వరకు వృద్ధి చేసుకుంటాయని అంచనా. ఏటా ఐదారు సార్లకుపైనే గుడ్లు పెట్టి పొదుగుతాయట.

మనం తినే ఆహారం నుంచి పండ్లు, గింజలు, చిన్న పురుగుల దాకా.. పావురాలు చాలా రకాల ఆహారం తిని బతకగలవు.

తెలివైన పక్షుల్లో పావురాలు ముందుంటాయి. వాటికి ట్రైనింగ్ ఇచ్చి మనకు కావాల్సినట్టుగా చేయించుకోవడం చాలా ఈజీ కూడా.

పావురాల కాళ్లకు నాలుగు వేళ్లు ఉంటాయి. అందులో మూడు ముందువైపునకు ఉంటే.. ఒకటి వెనుకవైపునకు ఉంటుంది. మంచి గ్రిప్ కోసమే ఈ ఏర్పాటు అని జీవ శాస్త్రవేత్తలు చెప్తున్నారు.

సాధారణ బూడిద రంగు, తెలుపుతో పాటు వివిధ రంగుల్లో ఆకర్షణీయంగా ఉండే పావురాల జాతులు ఉన్నాయి.

ఇవి ఎలాంటి వాతావరణానికైనా సులువుగా అలవాటు పడిపోతాయి. అందుకే పట్టణ ప్రాంతాల్లో ఇటీవల పావురాల సంఖ్య బాగా పెరిగిపోయింది.

పావురాలు గుంపులుగా జీవించడానికి ఇష్టపడతాయి. ప్రత్యేకమైన కూతలతో ఒకదానితో ఒకటి సంభాషించుకుంటాయి.

పావురాలకు రోగ నిరోధక శక్తి ఎక్కువ. గరిష్ఠంగా 15 ఏళ్ల వరకు జీవిస్తాయి.

### ప్రముఖ నృత్యకారిణి యామినీ కృష్ణమూర్తి కన్నుమూత



దిల్లీ: ప్రముఖ భరతనాట్య, కూచిపూడి నర్తకిగా ఖ్యాతిగాంచిన యామినీ కృష్ణమూర్తి (84) కన్నుమూశారు. వృద్ధాప్య సంబంధిత అనారోగ్య సమస్యలతో గత కొంతకాలంగా బాధపడుతున్న ఆమె.. దిల్లీలోని అపోలో ఆసుపత్రిలో చికిత్సపొందుతూ శనివారం తుదిశ్వాస విడిచారు. ఆంధ్రప్రదేశ్‌లోని మదనపల్లెలో 1940లో జన్మించారు. యామినీకి 1968లో పద్మశ్రీ, 2001లో పద్మభూషణ్, 2016లో పద్మ విభూషణ్ పురస్కారాలతో కేంద్ర ప్రభుత్వం సత్కరించింది. గతంలో తితిదే ఆస్థాన నర్తకిగా కూడా ఆమె సేవలందించారు. దిల్లీలో 'యామినీ స్కూల్ ఆఫ్ డ్యాన్స్' స్థాపించి ఎంతో మంది యువతకు భరత నాట్యం, కూచిపూడి నృత్యంలో శిక్షణ ఇచ్చారు. ఏ ప్యాషన్ ఫర్ డ్యాన్స్ పేరుతో పుస్తకం రచించారు.

# ఇంటర్మీడియట్ కళాశాలలు ఆదివారం సెలవు పాటించాల్సిందే: ఆర్ఐఓ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ పట్నం: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాలు,రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు విశాఖ ఉమ్మడి జిల్లాలో అన్ని యాజమాన్యాల ఇంటర్మీడియట్ కళాశాలలు ఆదివారం,రెండో శనివారం, ఇతర ప్రభుత్వ సెలవు దినాల్లో ఎట్టి పరిస్థితుల్లో కళాశాలలు తెరవడానికి వీల్లేదని,సెలవులు పాటించాల్సిందే ఇంటర్మీడియట్ బోర్డు ఆర్ఐఓ పి.మురళీధర్ శనివారం ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాలు ప్రకారం బాలల హక్కుల పరిరక్షణలో భాగంగా ఏ కళాశాలకు ఎటువంటి మినహాయింపులు ఉండబోవని అన్నారు,వీటిని పర్యవేక్షించేందుకు జిల్లా వ్యాప్తంగా పర్యవేక్షణ కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు,ఉత్తర్వులు ఉల్లంఘించిన వారి కళాశాలల గుర్తింపు రద్దుతో పాటు వివిధ చర్యలు తీసుకుంటామని అన్నారు.

# కొంతకాలం మీడియాకు దూరంగా ఉండాలనుకున్నాను



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కొంత కాలం పాటు మీడియాకు దూరంగా ఉండాలనుకున్న ఎన్నికల రిజల్ట్ తర్వాత షాక్ లోకి వెళ్ళిపోయాను ప్రతి నిత్యం నా పై పలు కథనాలు రాస్తూనే వున్నారు. వాస్తవాలను కాకుండా అవాస్తవలను రాయడం బాధగా ఉంది. నా భార్య,కుమారుడు,జీవి టార్గెట్ చేసి కిడ్నప్ చేశారు. హేమంత్ అనే వ్యక్తికీ నాకు సంబంధాలు ఉన్నాయని రాయడం బాధాకరం. ఈ కేసుని పూర్తిగా మరో మారు ఎంక్వైరీ చేయాలని నేను కూడా కోరుతున్నాను. హేమంత్ కి నాకు ఉన్న సంబంధాలను వ్యక్త పరుస్తూ.హేమంత్ అనే వ్యక్తికి నేను 12 స్థలాలు,5 కార్లు,5 విల్లాలు ఆస్తులు ఇచ్చినట్టు కథనాలు రాస్తున్నారు. జైలు నుండి వచ్చిన కోర్టుకి వచ్చిన హేమంత సంతకం లేని ఒక ఉత్తరం దొరికిందని ఆ ఉత్తరానికి నాకు సంబంధం వుండనడం దుర్మార్గం. హేమంత్ కి నేను కార్లు ఇచ్చాను అంటున్నారు.అయితే ఆ కార్లు నంబర్లు,వాటి రిజిస్ట్రేషన్ సంబందించిన ఆధారాలు చూపించండి. గత 5 సంవత్సరాల్లో ఎంపీ ఏ ఒక్కరి దగ్గర నేను ఒక్క రూపాయి తీసుకోలేదు. ఎమ్మెల్యే గా పోటీ చేసిన సమయంలో కూడా నా డబ్బులు ఖర్చు పెట్టాను తప్పా ఎవ్వరి దగ్గర తెసుకో లేదు. హేమంత్ అనే వ్యక్తిపై 13 కేసులు ఉన్నాయి. కిడ్నప్ జరగక ముందే ఇతనిపై పిడి యాక్టు పెట్టె ఫైల్ సీపీ ఆఫీస్ లో పెండింగ్ లో ఉండిపోయింది. గత 10 సంవత్సరాలుగా నేను మాట్లాడుతున్న ఫోన్ నెంబర్ డేటా తీసుకోండి. కనీసం నేను హేమంత్ ఏ ఒక్కరోజు ఐనా ఫోన్ మాట్లాడితే ఉంటే చూపించండి. వ్యక్తుల ప్రతిష్ట దిగజారే విధంగా వార్తలు రాయడం బాధగా ఉంది. గత 20 సంవత్సరాల కాలంలో దాదాపు 100 వరకు బిల్డింగ్స్ నిర్మించిన నాపై ఒక్క కేసు కూడా లేదు. హేమంత అనే రౌడీ షీటర్ కు నాకు ఎటువంటి సంబంధం లేదు.అతనితో నేను ఒక్క రోజు కూడా మాట్లాడలేదు. కిడ్నప్ వ్యవహారంలో రి ఓపెన్ చేసి దర్యాప్తు చేయాలని కోరుతున్నాను. సిరిపురం సర్కిల్ విషయంలో 2023 లో నేనే విశాఖ కమిషనర్ కి లేఖ రాసాను. 63 కోట్ల టీడీఆర్ నేను తీసుకునట్లుగా ఆరోపణలు చేస్తున్నారు. మాస్టర్ ప్లాన్ లో ఉన్న విధంగా 150 అడుగుల రోడ్డు విడిచిపెట్టి నిర్మాణం చేపడుతున్న. కూర్మన్న పాలెంలో 2018 లో టీడీపీ అధికారంలో ఉన్న సమయంలోనే అనుమతులు తీసుకున్నా. 10 ఎకరాల స్థలంలో 47 కోట్ల విలువ చేసే స్థలంలో 175 మందికి 175 ప్లాట్స్ ఇవ్వడం జరిగింది. పోర్ట్ డెప్యూటీ చైర్మెన్ రొక్కం సమక్షంలోనే మాట్లాడం జరిగింది. హైగ్రీవ ప్రాజెక్ట్ కు నాకు ఎటువంటి సంబంధం లేదు. నా వద్ద వుండే చార్టెడ్ అకౌంట్ జీవి కేసుల్లో ఇరుక్కు పోవడంతో ఆ ల్యాండ్ నేను తీసుకోవాల్సి వచ్చింది. జగదీష్ అనే వ్యక్తిపై దాదాపు 114 కేసులు నమోదయ్యాయి. జీవి నా సన్నిహితుడు కారణంగా అతనికి మంచి కోరి బాగోగులు చెప్పడం జరిగింది. హేమంత్ అనే వ్యక్తి కి బయటకి వచ్చి సమాజ సేవ చేస్తాడు అనుకుంటే అగస్టు 15 వ తేదీన హేమంత్ మెడలో పులా దండ వేసి బయటికి విడిచిపెట్టేయండి. నా దగ్గర వేలాది మంది కార్మికులు వున్నారు. కోట్లాది రూపాయలు ట్యాక్స్ కడుతున్న. చేయని తప్పుకు మా పై నిందలు వేసి విశాఖలో వ్యాపారం చేయకుండా చేస్తున్నారు.

# నేడు రక్తదాన శిబిరం

**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** స్నేహితుల దినోత్సవం సందర్భంగా మననేస్తం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల నాలుగున ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించబడుతుందనీ నిర్వాహకులు తెలిపారు. సంజీవిని మెడికల్ సెంటర్ హనుమంతవాక లో శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని. రక్త దాతలు, స్నేహితులు రక్త దానం చేసి ప్రాణదాతలుగా అవండి. సంప్రదించవలసిన నంబర్: 9995132304.

## జిల్లా ఎస్పీ దీపికను కలిసిన జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు జిల్లా పోలీసు కార్యాలయం లో పోలీస్ అధికారుల సంఘం ప్రెసిడెంట్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు, సెక్రటరీ ఇన్స్పెక్టర్ కుమార్ స్వామి నేతృత్వంలో సమావేశం అయ్యి పోలీస్ సిబ్బంది సమస్యలపై చర్చించారు. ఈ సమావేశంలో విధినిర్వహణలో మరణించిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు ఆర్థికంగా సహాయ పడాలని, అదేవిధంగా పోలీస్ పిల్లలకు ఎడ్యుకేషన్ స్కాలర్ షిప్ ఇవ్వాలని తీర్మానించుకుని, జిల్లా ఎస్పీ ని కలిసి వినతి పత్రం సమర్పించారు. అనకాపల్లి జిల్లా పోలీస్ సిబ్బందికి చేయబోయే కార్యక్రమాల గురించి ఎస్పీ దీపికకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది సంక్షేమం ఎప్పుడు మొదటి ప్రాధాన్యంగా ఉంటుందని అన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాలతో ముందుకు రావడం అభినందనీయం అని జిల్లా పోలీసు అధికారుల సంఘానికి తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీసు అధికారుల సంఘం ట్రెజరర్ హెచ్.సి లలిత, రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం సభ్యుడు ఏఎస్సై గిరి, సంఘం సభ్యులు ఏఎస్సై మోహన్, ఏఎస్సై మొహిద్దీన్, ఏఎస్సై రమణ, హెచ్.సి మల్లీశ్వరి, హెచ్.సి సత్యనారాయణ, హెచ్.సి అచ్చియ్య తదితరులు పాల్గొన్నారు.

# యువత -భవిత బాధ్యత- డైట్‌లో ఉజ్వల భవిష్యత్తు కోసం వ్యక్తిత్వ వికాస సెషన్




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక దాడి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కెరీర్ గైడెన్స్ సెల్ ద్వారా వ్యక్తిత్వ వికాస సెషన్‌ను శనివారం నిర్వహించింది. ఈ విద్యా సంవత్సరంలో చేరిన విద్యార్థులకు శిక్షకుడు క్రియేటర్ కృష్ణ,వ్యక్తిత్వ వికాస శిక్షకుడు విద్యార్థులను సరదా కార్యకలాపాలతో నిమగ్నం చేశారు మరియు ఇంజనీరింగ్ కెరీర్‌లో వ్యక్తిత్వ వికాసం యొక్క ప్రాముఖ్యత గురించి వారికి వివరించారు .మరియు లక్షణాలు, ప్రవర్తనలు మరియు వైఖరులతో సహా వ్యక్తిత్వం ఏమిటో చర్చించారు. అతను విద్యార్థులు వారి వ్యక్తిత్వ లక్షణాలను గుర్తించడంలో సహాయం చేసాడు వారు వారి వృత్తి జీవితాన్ని ఎలా ప్రభావితం చేస్తారో తెలియజేసారు. అతను వెర్బల్ మరియు నాన్-వెర్బల్ కమ్యూనికేషన్ గురించి మాట్లాడారు: సమర్థవంతంగా మాట్లాడటం, చురుకుగా వినడం మరియు బాడీ లాంగ్వేజ్ యొక్క ప్రాముఖ్యత కోసం సాంకేతికతలు. సెషన్‌లో కవర్ చేయబడిన అంశాలు. లీడర్‌షిప్, టీమ్‌వర్క్, పర్సనల్ బ్రాండింగ్, గోల్ సెట్టింగ్.సెషన్ ఇంటరాక్టివ్, ఆచరణాత్మకమైనది మరియు ఇంజనీరింగ్ విద్యార్థుల నిర్దిష్ట అవసరాలు మరియు ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందించబడింది, వారు మంచి గుండ్రని నిపుణులు కావడానికి సహాయపడింది.చైర్మన్ దాడి రత్నాకర్ తన ప్రసంగంలో తాజా చేరికలను మరింత ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్లే దృఢ సంకల్పమని తెలియజేసారు . వారు ఎంచుకున్న రంగాలలో అప్‌డేట్ కావాలని విజ్ఞప్తి చేశారు.

ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.వైకుంటరావు మాట్లాడుతూ విద్యార్థి సర్వతోముఖాభివృద్ధికి తోడ్పాటునందించేందుకు సంస్థ ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు.

డీన్ ఎకడమిక్స్ ఏ.కృష్ణనాగ్, బేసిక్ సైన్సెస్ అండ్ హ్యూమానిటీస్ హెచ్ఓడి డా.పి.పవిత కెరీర్ గైడెన్స్ సెల్ కన్వీనర్ శ్రీ పల్లా వెంకట మురళి, ఇంజినీరింగ్ విభాగాల హెచ్ఓడీలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.యొక్క సెషన్ ఇంటరాక్టివ్, ఆచరణాత్మకమైనది మరియు ఇంజనీరింగ్ విద్యార్థుల నిర్దిష్ట అవసరాలు ఆకాంక్షలను పరిష్కరించేలా రూపొందించబడింది, వారు మంచి నిపుణులు కావడానికి సహాయపడింది.

# ముగిసిన పారిశుద్ధ్య వారోత్సవాలు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పారిశుద్ధ్య వారోత్సవాలను జూలై 16వ తేదీ నుండి ఆగష్టు రెండవ తేదీ వరకు విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా 16వ తేదీన పారిశుధ్య నిర్వహణ ప్రారంభోత్సవం సంధర్బంగా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఇంటింటికి కరపత్రాల పంపిణీ చేసారు. ముందుగా నిర్దేశించిన షెడ్యూలు ప్రకారం పారిశుద్యపనులు నిర్వహించారు. అందులో బాగంగా పారిశుధ్య నిర్వహణపై విద్యాసంస్థల్లో విద్యార్థులకు , గ్రామపంచాయతీలో స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఉపాధి హామీ పథకం సంఘ సభ్యులకు పారిశుధ్య నిర్వహణపై సమన్వయ అవగాహన సదస్సులు ఏర్పాటు చేసారు. డ్రై డే గా పాటించడం, గ్రామపంచాయతీ కార్యాలయం సిబ్బందితో చెత్తకుప్పలు, మురుగు నీరు నిల్వలు, పైప్ లైన్ లీకేజీ లో ఉన్న ప్రదేశాల గుర్తింపు, అవసరం మేరకు చెత్త కుప్పలు తొలగింపు , శానిటేషన్ ఆవేర్నెస్ డే కార్యక్రమలు నిర్వహించారు. విద్యార్థులు, సచివాలయ సిబ్బందికి, స్వయం సహాయ సంఘాలు, శ్రమశక్తి సంఘాలు, దుకాణయజమానులకు ప్లాస్టిక్ వాడకం వలన కలుగు అనర్థాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామాల్లో మురుగునీరు నిల్వలను గుంతలను పూడ్చిట, మురుగు కాలువలో పూడికతీత, మురుగునీరు సాఫీగా ప్రవహించుటకు తగు చర్యలు చేపట్టారు. వైద్య సిబ్బంది సహకారంతో నాణ్యమైన క్రిమిసంహారక మందులు పిచికారి మరియు గ్రామపంచాయతీ చేతిపంపులు, నీటి కుళాయిల వద్ద మురుగునీరు నిల్వ లేకుండా చూచుట, మరమ్మత్తులు నిర్వహణ పనులు చేపట్టారు. అన్ని గ్రామాల్లో ఫాగింగ్ నివారణ మిషన్లు తో దోమ నివారణకు చర్య లు చేపట్టారు. రోడ్డుపై మురుగునీరు ప్రవహించకుండా చర్యలు తీసుకొని, సంబంధిత ఇంటి యజమానులు, హొటల్ యజమానులకు నోటీసులు జారీ చేసారు. ఓ హెచ్ ఎస్ ఆర్ ట్యాంకులను శుభ్రపరిచారు. కార్యక్రమంలో అఖరు రోజైన రెండవ తేదీన డ్రై డే పాటించుట ద్వారా కార్యక్రమాన్ని పూర్తిచేసారు.

# ఎన్‌ఎంఎంఎస్ కు విద్యార్థులు ఎంపిక




**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** జాతీయ ప్రతిభ ఆధారిత పురస్కారాలకు(ఎన్ఎంఎం ఎస్) భీమిలి జోన్ చిట్టివలస జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన 9 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయిలు పొట్నూరు మురళీ మోహన్ రావు శనివారం స్థానికం గా విడుదల చేసిన పత్రిక ప్రకటన లో పేర్కొంటూ2023-24 విద్యాసంవత్సరం లో పాఠశాలకు చెందిన జి సిద్ధూ,ఎస్ కెఅబ్దుల్,పి జీవన్ తేజ,డి రాజ్ సాత్విక్,కె చరణ్,ఎల్ భాస్కర్ రావు, జి వర్షిణి,ఎం నిఖిత, కె సతీష్ కుమార్(9 మంది) ఎన్ఎం ఎం ఎస్ పోటీ పరీక్షలకు హాజరై ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎన్ఎంఎంఎస్ కు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణం అని ఆయన పేర్కొన్నారు. ఎంపికయిన విద్యార్థులకు ప్రతి సంవత్సరం 12 వేల రూపాయిల చొప్పున 4 సంవత్సరాల పాటు ఉపకార వేతనం గా ప్రభుత్వం అందజేయనుందని ఆయన పేర్కొన్నారు. అలాగే 2022-23 విద్యా సంవత్సరం లో ఎన్ ఎం ఎం ఎస్ కు ఆరుగురు విద్యార్థులు ఎంపికయ్యారని ఆయన పేర్కొన్నారు. కాగా తాజాగా ఎంపికయిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

## మట్టి మిద్దె కూలి ఒకే కుటుంబంలో నలుగురు చనిపోయిన ఘటనపై చలించిన సీఎం చంద్రబాబు

అమరావతి :- నంద్యాల జిల్లా, చాగలమర్రి మండలం చిన్నవంగలి గ్రామంలో అర్థరాత్రి సమయంలో మట్టి మిద్దె కూలి ఒకే కుటుంబంలో నలుగురు మృతి చెందిన ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని అన్నారు. ఇంట్లో నిద్రిస్తున్న కుటుంబంపై అర్థరాత్రి మట్టి మిద్దె కూలడంతో వంగలి గ్రామానికి చెందిన తల్లపురెడ్డి గురుశేఖర్ తో పాటు ఆయన భార్య, ఇద్దరు పిల్లలు చనిపోయారు. వర్షాలకు నాని మిద్దె కూలిపోయింది. దీంతో నిద్రలోనే గురుశేఖర్ తో పాటు భార్య దస్తగిరమ్మ, కుమార్తెలు పవిత్ర, గురులక్ష్మి ప్రాణాలు కోల్పోయారు. రెండో కుమార్తె తల్లపురెడ్డి గురు ప్రసన్న(15) ప్రొద్దుటూరులో 10వ తరగతి చదువుకుంటోంది. రాత్రికి రాత్రి కుటుంబంలో తల్లిదండ్రులతో సహా తోబుట్టువులు చనిపోవడంతో ప్రసన్న అనాథ అయ్యింది. ఈ ఘటనపై సమాచారం తెప్పించుకున్న ముఖ్యమంత్రి ప్రసన్నకు అండగా ఉంటామన్నారు. ప్రభుత్వం తరుపున రూ.10 లక్షల సాయం ప్రకటించారు. ప్రస్తుతం ప్రసన్న తన నాయనమ్మ తల్లపురెడ్డి నాగమ్మ(70) సంరక్షణలో ఉందని అధికారులు వివరించారు. ప్రసన్న పేరుతో రూ.10 లక్షలు డిపాజిట్ చేయడంతో పాటు....వృద్ధురాలైన నాగమ్మకు కూడా రూ.2 లక్ష సాయం అందించాలని సీఎం అధికారులను అదేశించారు. జిల్లా అధికారులు ఆ బాలికను కలిసి ధైర్యం చెప్పాలని సూచించారు. చిన్న వయసులో తల్లిదండ్రులను, తోబుట్టువులను కోల్పోయిన ఆ బాలికకు అండగా నిలవాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. మరోవైపు పార్టీ పరంగా కూడా ప్రసన్నకు బాసటగా నిలుస్తామని సీఎం అన్నారు. బాలిక సంరక్షణ, విద్య విషయంలో పార్టీ నుంచి కూడా అండగా ఉంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు.

# గ్రామాల్లో రక్త పరీక్షలు నిర్వహించాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** గ్రామాల్లో విష జ్వరాలు, అంటువ్యాధులు ప్రబలకుండా రక్త పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ వైద్యాధికారులను ఆదేశించారు. మండలంలోని డోకి శీల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జ్వరాలు కారణంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులతో మాట్లాడారు.అక్కడ ఉన్న తానవలస గ్రామ చిన్నారులకు దగ్గర ఉండి అర్ డి టి రక్త పరీక్షలు నిర్వహించి ఫలితాలను పరిశీలించారు. మలేరియా జ్వరం అని తేలడంతో వెంటనే మెరుగైన వైద్య చికిత్స అందించాలన్నారు. అదే గ్రామంలో మలేరియా, డెంగ్యూ వంటి జ్వరాలు తీవ్రం కాకుండా అనుమానితులను స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి జ్వరాల నియంత్రణకు చర్యలు చేపట్టాలని సూచించారు. అత్యవసరమున్న చోట వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మందుల నిల్వలపై ఆరా తీశారు. లేబర్, జనరల్ వార్డు, ఆపరేషన్ గదులను పరిశీలించారు. ఆసుపత్రిలోని రన్నింగ్ వాటర్ సౌకర్యం పరిశీలించారు. పరిశుభ్రత తోనే ఆరోగ్య పరిరక్షణ ఇంటి పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం తోనే ఆరోగ్యం పరిరక్షించుకోవచ్చని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ అన్నారు. మండలంలోని మారుమూల గిరిజన ప్రాంతమైన జిల్లేడు వలస గ్రామంలో జిల్లా కలెక్టర్ శనివారం పర్యటించారు. ప్రతి ఇంటి ఇంటికి తిరిగి పరిసరాల పరిశుభ్రతను పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. మురుగు కాలువల వద్ద నీరు నిల్వ ను పరిశీలించి క్లోరినేషన్ పిచికారి పనులు చేపట్టాలని పంచాయితీ కార్యదర్శి తిరుపతిని ఆదేశించారు. ఇంటి పరిసర ప్రాంతాలలో వాడి పడివేసిన కొబ్బరి బొండాలు, టైర్లు వంటి వాటితో దోమలు వృద్ధి చెంది డెంగ్యూ వంటి జ్వరాలు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. గ్రామాల్లో జ్వరాలు ప్రబలకుండా అవగాహన పెంచుకొని ముందస్తు జాగ్రత్తలపై శ్రద్ధ చూపాలని సూచించారు. ఆరుబయట మల విసర్జన విడనాడి వ్యక్తిగత మరుగు దొడ్లు నిర్మించుకోవాలని, ప్రభుత్వ పరంగా లబ్ధిదారులకు మంజూరు చేస్తానని స్పష్టం చేశారు. మధు మేహం వ్యాధిగ్రస్తుని పాదం గాయనికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. గాయానికి పసర మందు వాడినట్లు తెలపగా అటువంటి పొరపాట్లు చేయకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో సంబంధిత వివిధ రకాల వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారని వైద్యులు సూచనల మేరకు మందులు క్రమం తప్పకుండా వాడాలని కలెక్టర్ అవగాహన కల్పించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, హాజరు ను ఆరా తీశారు. కొంత మంది చిన్నారులు హాజరు కాకపోవడానికి గల కారణాలను ప్రశ్నించారు. పొలం పనులకు తల్లిదండ్రుల వెంట వెళ్లారన్న విషయాన్ని అంగన్వాడీ కార్యకర్త కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందిస్తూ పిల్లలను క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని గ్రామ సర్పంచ్, గ్రామస్తులను కలెక్టర్ కోరారు. గ్రామంలోని తాగునీటి పథకం, నూతన అంగన్వాడీ కేంద్రం మంజురుచేయాలని కోరగా, ప్రతిపాదన నివేదికలు అందిన వెంటనే మంజూరు చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాడంగి దిబ్బన్న, ఎంపీడీవో షేక్ అబ్దుల్ జావేద్, సహాయ మలేరియా అధికారి డి .సూర్యనారాయణ, పి ఓ అర్ బి కె రఘు, పీహెచ్ సి వైద్యులు డా, ఐశ్వర్య, దా, కౌశిక్, పీఆర్వో మనోజ్ చౌదరి, ఏఎన్ఎం విజయ శైలజ, తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల బాలికల విద్యాలయాన్ని భీమిలికి రప్పించాలి

## టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి మండలం తీరప్రాంత గ్రామం అన్నవరం లో గతం లో ప్రభుత్వ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటైన మహాత్మ జ్యోతీరావు పూలే వెనుకబడిన తరగతుల మత్స్యకారుల బాలికలవిద్యాలయం ను తిరిగి అన్నవరంకు రప్పించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు ప్రభుత్వాన్ని కోరారు. స్థానికం గా శనివారం విడుదల చేసిన పత్రిక ప్రకటన లో ఆయన పేర్కొంటూ మత్స్యకారులు అధికం గా ఉండే అన్నవరం లో గతం లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సౌజన్యంతో మత్స్యకార పిల్లల కోసం వెనుకబడిన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ మత్స్యకార బాలికల ఆశ్రమ పాఠశాల ఏర్పాటు అయ్యిందని అయన గుర్తు చేసారు . అయితే ఏ కారణాల వల్లో అది అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం అమృతపురం కు తరలించారని ఆయన పేర్కొన్నారు.మత్స్యకారులు అధికం గా ఉండే అన్నవరం లో గాకుండా సబ్బవరం కు తరలించడం విస్మయానికి గురిచేస్తున్నదని ఆయన పేర్కొన్నారు. వెంటనే మత్స్యకారుల ఆశ్రమ పాఠశాలను తిరిగి భీమిలికి రప్పించే ప్రయత్నం చేయాలని ఆయన ప్రభుత్వానికి, స్థానిక శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావుకి విజ్ఞప్తి చేసారు.

# డెంగ్యూ నుంచి త్వరగా కోలుకోవాలంటే తినే ఆహారంలో వీటిని చేర్చుకోండి



డెంగ్యూలో, రోగి శరీరంలోని ప్లేట్‌లెట్స్ వేగంగా పడిపోతాయి. డెంగ్యూలో ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం కూడా రోగి మరణానికి దారి తీస్తుంది. డెంగ్యూలో ప్లేట్‌లెట్స్‌ను పెంచే ఆహారపదార్థాలు తినడం ద్వారా రోగులు త్వరగా కోలుకుంటారు.

ఇది కాకుండా, మీరు డెంగ్యూ వ్యాధిలో నూనె మసాలాలు తినకపోతే, అది డెంగ్యూని మరింత తీవ్రతరం చేస్తుంది. మేము మీకు కొన్ని సులభమైన విషయాలను తెలియజేస్తున్నాము, వీటిని తీసుకోవడం ద్వారా మీరు డెంగ్యూ నుండి చాలా త్వరగా కోలుకోవచ్చు. డెంగ్యూ జ్వరం సమయంలో తినాల్సిన ఆహారాల జాబితాను ఇక్కడ చూద్దాం.

**కొబ్బరి నీరు:** డెంగ్యూ జ్వరంలో రోగి శరీరంలో నీటి కొరత లేకుండా చూడటం చాలా ముఖ్యం.డెంగ్యూవ్యాధిలో కొబ్బరినీళ్ళు తాగడం చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. దీన్ని తాగడం వల్ల శరీరం హైడ్రేట్‌గా ఉంటుంది.

**దానిమ్మ తినండి:** దానిమ్మ రసం శరీరంలో ఐరన్ మరియు ప్లేట్‌లెట్లను పెంచడంలో సహాయపడుతుంది. మీరు దీన్ని డెంగ్యూ జ్వరంలో తీసుకుంటే, ఇది ప్లేట్‌లెట్లను పెంచడంలో సహాయపడుతుంది మరియు డెంగ్యూ కారణంగా శరీరం యొక్క శక్తిని పునరుద్ధరిస్తుంది.

**బొప్పాయి ఆకు రసం తాగండి:** విటమిన్ సి మరియు యాంటీ ఆక్సిడెంట్లు బొప్పాయి ఆకులలో పుష్కలంగా లభిస్తాయి. రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంతో పాటు ప్లేట్‌లెట్ల సంఖ్యను పెంచవచ్చు.

**పసుపు:** క్రిమినాశక మరియు జీవక్రియ బూస్టర్ అయినందున, దీనిని డెంగ్యూ డైట్ లో తప్పక చేర్చుకోవాలి.

**నారింజ:** ఆరెంజ్‌లో యాంటీ ఆక్సిడెంట్లు మరియు విటమిన్ సి పుష్కలంగా ఉన్నాయి. ఆరెంజ్ మరియు దాని రసం డెంగ్యూ చికిత్సలో చాలా ఉపయోగకరంగా ఉంటాయి.

**మేక పాలు:** డెంగ్యూ జ్వరంలో ప్లేట్‌లెట్ కౌంట్‌ను పెంచడంలో మేక పాలు చాలా ప్రభావవంతంగా పరిగణించబడతాయి. అందుకే మేక పాలు ఇవ్వండి.

**అల్లం-వెల్లుల్లి తినండి:** డెంగ్యూ విషయంలో, అల్లం తప్పనిసరిగా ఆహారంలో చేర్చబడుతుంది, ఎందుకంటే ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ మరియు యాంటీఆక్సిడెంట్ లక్షణాలు డెంగ్యూ జ్వరాన్ని తగ్గించడంలో సహాయపడతాయి.

# ఉదయాన్నే ఈ లక్షణాలు ఎందుకో మీకు తెలుసా?



ప్రపంచవ్యాప్తంగా మరణాలకు క్యాన్సర్ రెండవ ప్రధాన కారణం. ఈ క్యాన్సర్‌లో చాలా రకాలు ఉన్నాయి. ఇది క్యాన్సర్ ప్రాంతంపై ఆధారపడి ఉంటుంది. క్యాన్సర్ అనేది శరీరంలోని కణాల అనియంత్రిత పెరుగుదలను సూచిస్తుంది.

ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, పురుషులు మరియు మహిళలు ఇద్దరినీ ప్రభావితం చేసే నిర్దిష్ట క్యాన్సర్లు ఉన్నాయి. వాటిలో, ఊపిరితిత్తులు, ప్రోస్టేట్, పెద్దప్రేగు, కడుపు మరియు కాలేయ క్యాన్సర్లు పురుషులను ఎక్కువగా ప్రభావితం చేసే క్యాన్సర్లు. అదే సమయంలో, రొమ్ము, పెద్దప్రేగు, ఊపిరితిత్తులు, గర్భాశయ మరియు థైరాయిడ్ క్యాన్సర్లు మహిళలను ప్రభావితం చేసే క్యాన్సర్లు.

కానీ పురుషులు మరియు మహిళలు ఇద్దరూ ఊపిరితిత్తుల క్యాన్సర్ బారిన పడే అవకాశం ఉన్నందున, ఈ రకమైన క్యాన్సర్తో చాలా జాగ్రత్తగా ఉండటం చాలా ముఖ్యం. ఊపిరితిత్తుల క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించి చికిత్స తీసుకుంటే ప్రాణాలను కాపాడ వచ్చని నిపుణులు చెబుతున్నారు.

**ప్రజలను నిశ్శబ్దంగా చంపే వ్యాధి:** ఊపిరితిత్తుల క్యాన్సర్ లక్షణాలను ముందుగా గుర్తించడం చాలా కష్టం. ఎందుకంటే ఈ లక్షణాలన్నీ మనం రోజూ ఎదుర్కొనే సాధారణ ఆరోగ్య సమస్యల లక్షణాలతో సమానంగా ఉంటాయి.నిపుణుల ప్రకారం, ఊపిరితిత్తుల క్యాన్సర్ అనేది ఒక ప్రాణాంతక వ్యాధి, ఇది ఒక వ్యక్తిని నిశ్శబ్దంగా చంపగలదు మరియు దాని ప్రారంభ దశలో ఎటువంటి లక్షణాలు కనిపించవు.

అందుకే ఊపిరితిత్తుల క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తించడం కష్టం. మరియు ఊపిరితిత్తుల క్యాన్సర్ శరీరంలోని ఇతర భాగాలకు వ్యాపించడం ప్రారంభించినప్పుడు మాత్రమే అది లక్షణాలను చూపడం ప్రారంభిస్తుంది. అయితే, ఊపిరితిత్తుల క్యాన్సర్ హెచ్చరిక సంకేతాలు ముందుగానే తెలిస్తే, చికిత్స చేయడం కొంచెం సులభం కాదా?

**ఉదయం లక్షణాలు:** ఎవరికైనా ఊపిరితిత్తుల క్యాన్సర్ ఉంటే, వారు ఉదయం నిద్రలేవగానే కొన్ని హెచ్చరిక సంకేతాలను చూపుతుంది. అది మరియు ఆ లక్షణాలు ఉదయం లేవగానే కనిపిస్తాయి. ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేస్తే, అది చాలా అధునాతన దశలో మాత్రమే నిర్ధారణ అవుతుంది. ఇప్పుడు ఉదయం పూట ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయో చూద్దాం, వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.

**1. జ్వరం:** ఊపిరితిత్తుల క్యాన్సర్ ఉన్న రోగులు తరచుగా జ్వరంతో ఉదయం మేల్కొంటారు. సాధారణంగా శరీరంలో ఇన్‌ఫెక్షన్ ఉన్నప్పుడు జ్వరం వస్తుంది. మరియు ఉదయం పూట నిరంతరం జ్వరం అనిపిస్తే, ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంది. ఈ సందర్భంలో, మీరు వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.

**2. విపరీతమైన చెమట:** ఊపిరితిత్తుల క్యాన్సర్ యొక్క హెచ్చరిక సంకేతాలలో ఒకటి నిద్రిస్తున్నప్పుడు విపరీతంగా చెమటలు పట్టడం మరియు ఉదయం మేల్కొన్న తర్వాత విపరీతమైన చెమటను అనుభవించడం.

ఎందుకంటే శరీరం వేడెక్కినప్పుడు, శరీరాన్ని చల్లబరచడానికి ఎక్కువ చెమట పడుతుంది. కాబట్టి మీరు ఎటువంటి కారణం లేకుండా ఈ రకమైన లక్షణాన్ని ఎదుర్కొంటుంటే, వెంటనే మీ వైద్యుడిని సంప్రదించండి.

**3. నిరంతర పొడి దగ్గు:** మీరు కఫం లేకుండా 3 వారాల కంటే ఎక్కువ పొడి దగ్గును అనుభవిస్తే, అది మంచి సంకేతం కాదు. ఇది ఇలా ఉంటే ఊపిరితిత్తుల్లో క్యాన్సర్ కణాలు పెరుగుతున్నాయని అర్థం, వెంటనే వైద్యులను సంప్రదించాలి.

ఊపిరితిత్తుల క్యాన్సర్ వల్ల వచ్చే దగ్గు సాధారణంగా పొడి దగ్గు. డేటా ప్రకారం, ఊపిరితిత్తుల క్యాన్సర్ రోగులలో కనీసం 65 శాతం మంది ఈ రకమైన పొడి దగ్గును కలిగి ఉన్నారు. కాబట్టి పొడి దగ్గును పెద్దగా పట్టించుకోకండి.

**4. బ్లడీ కఫం బ్లడీ కఫం:** ఉత్సర్గ ఊపిరితిత్తుల క్యాన్సర్ యొక్క 4వ అతి ముఖ్యమైన హెచ్చరిక సంకేతం. ఇది రక్తంతో కలిపిన మందపాటి శ్లేష్మం కూడా. కాబట్టి మీరు ఈ రకమైన లక్షణాలను ఎదుర్కొంటుంటే, ఆలస్యం చేయకుండా వైద్యుడిని సంప్రదించండి.

పైన ఇవ్వబడిన నాలుగు లక్షణాలు ప్రాణాంతక ఊపిరితిత్తుల క్యాన్సర్ యొక్క హెచ్చరిక సంకేతాలు. మీరు ఉదయం నిద్రలేవగానే ఈ లక్షణాలు కనిపిస్తే, మీకు ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంది. కాబట్టి వెంటనే వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకుని చికిత్స చేయించుకోవాలి.

# కళ్లకింద డార్క్ సర్కిల్స్ వస్తున్నాయా..!



కాస్త నిద్ర తక్కువైనా, తరచుగా ఫోన్లు, ల్యాప్ టాప్ లు, ట్యాబులు, టీవీలు చూస్తూ ఉండడం వల్ల కళ్ల కింద డార్క్ సర్కిల్స్ వస్తుంటాయి. ఈ మధ్య కాలంలో అయితే చిన్నపిల్లల దగ్గర నుంచి పండు ముసలి వాళ్ల వరకు ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్ల వాడకం ఎక్కువ అయింది. దీంతో చాలా మందికి డార్క్ సర్కిల్స్ వస్తున్నాయి. వీటి వల్ల మొహం అంతా అందవికారంగా మారుతుంది. అలాగే అనారోగ్య సమస్యలు ఎక్కువైనా ఇలా కళ్లకింద నల్లని వలయాలు ఏర్పడతాయని నిపుణులు సూచిస్తున్నారు.

తగినంత నిద్రపోకపోవడం, నీరు తాగకపోవడం, కళ్లను తరచుగా రుద్దడం, జన్యుశాస్త్రీ కారణం అని చెప్పవచ్చు. నల్లని వలయాలకు కారణాలు తెలిస్తే వాటిని నివారించుకునే అవకాశం ఎక్కువగా ఉంటుంది. సమర్థవంతంగా చికిత్స చేసుకునేందుకు చక్కటి మార్గం లభించినట్లే. అందుకే మీ జీవన శైలిని మార్చుకుంటే కంటి కింది డార్క్ సర్కిల్స్ ను ఈజీగా తొలిగించుకోవచ్చు. కాబట్టి మీ జీవన శైలిలో మార్పులు చేసుకోవడం మరింత మంచిది. అలాగే ఈ చిట్కాలు పాటిస్తే కచ్చితంగా డార్క్ సర్కిల్స్ ను తగ్గించుకోవచ్చు.

**కీరదోసతో డార్క్ సర్కిల్స్ కు చెక్:** కళ్లకింది డార్క్ సర్కిల్స్ ను నివారించడంలో కీరదోస కీలక పాత్ర పోషిస్తుంది. కీరదోసకాయ మంచి ఆస్ట్రిజెంట్. అలాగే స్కిన్ టోనర్ కూడా. కీరదోసను స్లైస్ గా కట్ చేసు కళ్ల మీద పెట్టుకోవాలి. ఇలా రోజులో రెండు మూడు సార్లు పెట్టుకుంటూ ఉంటే కళ్లకు విశ్రాంతిని ఇచ్చి డార్క్ సర్కిల్స్ ను తగ్గిస్తుంది.

**తరచుగా నీళ్లు తాగాలి:** ప్రతి రోజూ శరీరానికి తగినంత నీటిని తాగడం వల్ల నల్లని వలయాలు ఎఫెక్టివ్ గా తొలగిపోతాయి. కళ్ల కింద మచ్చలను నివారించడంలో సులభమైన రెమిడీ ఇది. ఇది మీ చర్మాన్ని హైడ్రేట్ లో ఉంచి డార్క్ సర్కిల్స్ తో పోరాడుతుంది. సత్ఫలితంగా మచ్చలు పోయి మొహం కాంతివంతంగా తయారు అవుతుంది.

**తగినంత నిద్ర పోవాలి:** చాలా మందికి సరిపడా నిద్రలేకే కళ్ల కింద నల్లటి మచ్చలు వస్తుంటాయి. అయితే వీటిని తగ్గించుకోవాలి అనుకుంటే రోజుకు 7 నుంచి 8 గంటలు నిద్ర పోవాలి. నిద్ర బాగా పట్టేందుకు చేసుకోవాల్సిన అన్ని ఏర్పాట్లను చేసుకోవాలి. ముఖ్యంగా ఫోన్లు, ల్యాప్ టాప్ లు వంటి వాటిని పక్కన పెట్టేయాలి. బెడ్ మీదకు వెళ్లాక నిద్ర తప్ప మరొకటి ఉండకూడదు.

**టమోటోతో ఇలా ట్రై చేసి చూడండి:** టమోటాల్లో చర్మం రంగును మరింత పెంచడానికి ఉపయోగపడే అనేక కారకాలు ఉంటాయి. అందుకే మీరు ఒక చెంచా టమోటా గుజ్జు, చెంచా నిమ్మరం మిక్స్ చేసి డార్క్ సర్కిల్స్ పై అప్లై చేయాలి. కొన్ని నిమిషాల తర్వాత శుభ్రం చేసుకోవాలి. ఫలితంగా నల్లటి వలయాలు త్వరలోనే మటుమాయం అయిపోతాయి.

**బాదాం నూనెతో మసాజ్:** బాదాం నూనె న్యాచురల్ ప్రాడక్ట్. ఇది చర్మ సౌందర్యాన్ని కాపాడేందుకు ఎంతగానో ఉపయోగపడుతుంది. నల్లటి వలయాలు ఉన్న వాళ్లు.. వీటిని తొలగించుకోవడానికి బాదాం నూనెతో తరచుగా మసాజ్ చేయాలి. కళ్ల చుట్టూ మసాజ్ చేయడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. రాత్రంతా నూనెను ఇలాగే ఉంచుకొని ఉదయమే గోరు వెచ్చటి నీటితో కడిగేయాలి. ఆ తర్వాత మొత్తటి బట్టతో మొహం తుడుచుకోవాలి. వారం రోజులు ఇలా చేశారంటే మచ్చలు పోవడం గ్యారేంటీ.

# జుట్టు తెల్లబడకుండా ఉండటం మీ చేతుల్లోనే..



చిన్న వయస్సులో జుట్టు తెల్లబడటం అనేది ఇటీవల కాలంలో సర్వసాధారణం అయింది. చాలామందిలో ఈ సమస్య కనిపిస్తోంది. ఒకసారి జుట్టు తెల్లబడ్డాకా చేయడానికి పెద్దగా ఏమీ ఉండదు కానీ తెల్ల జుట్టు రాకముందే లైఫ్ స్టైల్ పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు కొన్ని ఉంటాయి. అవేంటి అనేది ఇప్పుడు చూద్దాం రండి.

**మంచి పోషకాహారం** : ప్రతీ రోజు విటమిన్స్, మినెరల్స్, యాంటీ ఆక్సిడెంట్స్ సమృద్ధిగా ఉండి పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవాలి. ఆకుకూరలు, గ్రీన్ వెజిటేబుల్స్, సీడ్స్, నట్స్, చేపలు, జుట్టుకి మేలు చేసే పండ్లు తినాలి.

**విటమిన్ బి12** : విటమిన్ బి12 అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలి. అవేంటంటే.. కోడి గుడ్లు, పాల ఉత్పత్తులు, పప్పు ధాన్యాలు వంటి పౌష్టికాహారం తీసుకోవాలి. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే.. జుట్టు తెల్లబడటానికి విటమిన్ 12 లోపం అనేది ఒక ప్రధాన కారణం అనే విషయం తెలిసిందే.

**మానసిక ఒత్తిడి** : తీవ్రమైన ఒత్తిడి అనేది చిన్న వయస్సులో జుట్టు తెల్లబడటానికి ఒక కారణంగా నిపుణులు చెబుతుంటారు. అందుకే మానసిక ఒత్తిడిని తగ్గించు కునేందుకు మెడిటేషన్, యోగా చేయండి. లేదంటే డీప్‌గా శ్వాస తీసుకుంటూ మానసిక ఒత్తిడిని తగ్గించుకోండి. వీలైనంత వరకు రిలాక్స్ అవ్వడానికే ప్రయత్నించండి.

**స్మోకింగ్ చేస్తున్నారా ?** స్మోకింగ్ అనేది కేవలం గుండెపైనే కాదు.. చిన్న వయస్సులో జుట్టు తెల్లగా అవడానికి ముఖ్య కారణాల్లో ఇది కూడా ఒకటి. అందుకే పొగ తాగే అలవాటుకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది.

**నీళ్లు ఎక్కువగా తాగాలి** : నీళ్లు ఎక్కువగా తాగే అలవాటు చేసుకోవాలి. నీళ్లు తక్కువ తాగితే మీ తలపై మాడు పొడిబారిపోయి జుట్టు పెరుగుదలపై ప్రభావమే చూపడమే కాకుండా ఉన్న జుట్టును తెల్లగా మార్చుతుంది. అందుకే నీళ్లు సమృద్ధిగా తాగాలి.

**జుట్టుపై ప్రయోగాలు మానుకోవాలి** : కొంతమందికి జుట్టుపై తరచుగా ప్రయోగాలు చేసే అలవాటు ఉంటుంది. జుట్టుకు కలర్ వేయడం, వేడి చేసి జుట్టును స్టైల్ గా వంగేలా చేయడం, అడ్డమైన రసాయనాలను జుట్టుకు పట్టించడం, గట్టిగా లాగిపెట్టి జుట్టు వేసుకోవడం వంటి వాటికి దూరంగా ఉండాలి. ఇవన్నీ మీ జుట్టును పెరగనివ్వకుండా అడ్డుకోవడమే కాకుండా సహజమైన రంగును కోల్పోయేలా చేస్తాయి అని మర్చిపోవద్దు.

**సూర్య రష్మి ప్రభావం** : నేరుగా సూర్య రష్మి తగిలినప్పుడు సోకే యూవీ కిరణాలు జుట్టును పాడు చేస్తాయి. అందుకే ఎండలో పని చేయాల్సి వచ్చినప్పుడు క్యాప్ ధరించడం లేదా జుట్టును ఏదైనా గుడ్డతో కవర్ చేసుకోవడం అలవాటు చేసుకోండి.

**మాడుకు మసాజ్** : మాడుకు మసాజ్ చేసినప్పుడు బ్లడ్ సర్క్యులేషన్ మెరుగుపడుతుంది. మాడులో రక్త ప్రసరణ సరిగ్గా ఉంటే, అది జుట్టు పెరుగుదలకు సహాయపడుతుంది.

**సహజ పద్ధతిలో హెయిర్ కేర్** : జుట్టుకు సహజ పద్ధతిలో సంరక్షణ తీసుకోవాలి. జుట్టుకు హానీ చేసే రసాయనాలను జుట్టుకు ఉపయోగించొద్దు.

**హెయిర్ కేర్ స్పెషలిస్టుని సంప్రదించండి** : చిన్న వయస్సులోనే జుట్టు తెల్లబడటం, లేదా జుట్టు ఊడటం వంటి పరిణామాలు మీకు ఆందోళన కలిగిస్తున్నాయా.. అలాంటప్పుడు సొంత వైద్యంతో సమయం వృధా చేయకుండా హెయిర్ కేర్ స్పెషలిస్టుని సంప్రదించండి.

## పుట్టగొడులతో ప్రయోజనాలే కాదు, ప్రాణాంతకం కూడా..



ఆరోగ్యానికి ప్రయోజనకరమైన పుట్టగొడుగుల్లో అధిక ఫైబర్, తక్కువ కేల రీలు ఉంటాయి. ఇంకా వీటిల్లో విట మిన్ బి, డి, కాపర్, పొటాషియం, ఐర న్, సెలీనియం వంటివి కూడా సమృద్ధిగా ఉంటాయి.

ఈ కారణంగా పుట్టగొడుగుల ఎముకలను దృఢంగా చేయడంతో పాటు జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తాయి. వీటిలోని యాంటీఆక్సిడెంట్లు బరువు తగ్గడంలో, కొలెస్ట్రాల్‌ని తగ్గించడంలో కూడా ఉపయోగపడతాయి.

అయితే పుట్టగొడుగుల్లో పుష్కలంగా ఉన్నందున వీటిని మితంగా తీసుకోవడమే ఆరోగ్యానికి మంచింది. లేదంటే శరీరంలో పోషకాల అసమతుల్యత ఏర్పడి ఆరోగ్యంపై చెడు ప్రభావం పడుతుంది. ఈ క్రమంలో ప్రాణాంతక పరిస్థితిగా కూడా పరిణమించవచ్చు. ఇంకా నిపుణులు ప్రకారం కొన్ని పుట్టగొడుగులలో రాఫినోస్, మన్నిటోల్ వంటి జీర్ణక్రియపై ఒత్తిడి పెంచే పిండి పదార్థాలు అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి జీర్ణం కాకుండా పెద్ద ప్రేగులోకి ప్రవేశించి గ్యాస్ట్రిక్ సమస్యలు ఎదురయ్యేలా చేస్తాయి.

ఇంకా పుట్టగొడుగులను నిత్యం తీసుకునేవారిలో మానసిక ఆరోగ్యం స్థిమితంగా ఉండదని, వారు తరచూ భయం, ఆందోళనను ఎదుర్కొంటారని నిపుణులు చెబుతున్నారు.

అలాగే పుట్టగొడుగులను అమితంగా తీసుకోవడం వల్ల వికార, విపరీతమైన ఆవలింత సమస్యలు ఎదురవుతాయి.

## కడుపులో, గుండెల్లో మంటగా ఉందా.. దాల్చిన చెక్కతో ఇలా చేస్తే సత్వర ఉపశమనం



దాల్చినచెక్క ఆహారం రుచిని పెంచడంతోపాటు.. సువాసన అందించే మసాలాగా పేరుగాంచింది. అలాగే ఇది అధిక వేడి వల్ల కలిగే కడుపు నొప్పిని తగ్గించడంలో సహాయ పడుతుంది. మసాలా ఆహారాలు, అర్ధరాత్రి భోజనం, గ్యాస్ట్రిక్ అల్సర్ వంటి వివిధ కారకాలు కడుపులో వేడిని కలిగిస్తాయి. ఇది అసౌకర్యం, జీర్ణ సమస్యలకు దారితీస్తుంది.

దాల్చిన చెక్క ప్రత్యేకమైన లక్షణాలను కలిగి ఉంది. ఇది కడుపు వేడిని ఎదుర్కోవడానికి, మొత్తం జీర్ణ ఆరోగ్యాన్ని ప్రోత్సహించడానికి అద్భుతమైన ఆహారంగా చేస్తుంది. ఇది ఎంజైమ్‌ల ఉత్పత్తిని ప్రేరేపించే సామర్థ్యం జీర్ణక్రియకు సహాయపడుతుంది. అలాగే గ్యాస్, ఆమ్లత్వం ఏర్పడకుండా చేస్తుంది. దాల్చిన చెక్క ప్రీబయోటిక్ లక్షణాలు ప్రయోజనకరమైన బ్యాక్టీరియా పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. దాల్చినచెక్క ప్రయోజనాలను పొందేందుకు ఆహారంలో చేర్చడానికి అనేక మార్గాలు ఉన్నాయి.

**అల్లం-దాల్చిన చెక్క డికాషన్:** గోరువెచ్చని నీటిలో అల్లం, దాల్చినచెక్క కలపండి. కడుపుని ఉపశమనం చేస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.

**దాల్చినచెక్క టీ:** బరువు తగ్గడంతో పాటు అపారమైన ఆరోగ్య ప్రయోజనాల కోసం సాధారణ టీకి బదులుగా డికాషన్ చేసిన దాల్చిన చెక్కను తాగండి.

దాల్చిన చెక్క పాన్‌కేక్‌లు: దాల్చినచెక్క, గోధుమ పిండితో చేసిన ఆరోగ్యకరమైన పాన్‌కేక్‌లను తయారు చేసుకోసుని తినవచ్చు.

**దాల్చిన చెక్క కుకీలు:** దాల్చిన చెక్క ఆధారిత కుక్కీలతో మీ టీ టైమ్‌ని హెల్తీగా చేసుకోండి.

మీ ఆహారంలో దాల్చిన చెక్కను చేర్చుకోవడం వల్ల కడుపు నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. మెరుగైన జీర్ణక్రియ శ్రేయస్సుకు దోహదం చేస్తుంది. కాబట్టి, దాల్చిన చెక్కను మీ ఆహారంలో చేర్చుకోండి. ఆరోగ్యంగా ఉండండి.

## భోజనం చేసిన వెంటనే నీళ్లు తాగడం సరైనదేనా?



మన శరీరానికి తాగునీరు ఎంత ముఖ్యమో మనందరికీ తెలుసు. అయితే తిన్న వెంటనే నీళ్లు తాగడం సరైనదా..?కదా? అది సరియైనదా తప్పా అనేది మీరు తిన్నదానిపై ఆధారపడి ఉంటుంది. పండ్లు, కూరగాయలు తిన్న తర్వాత నీరు తాగటం ప్రయోజనకరంగా ఉంటుంది. పండ్లు, కూరగాయలలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మిమ్మల్ని హైడ్రేట్ గా ఉంచడానికి, టాక్సిన్స్ ను బయటకు పంపడానికి సహాయపడుతుంది. పుష్కలంగా నీరు తాగడం వల్ల మీ జీర్ణవ్యవస్థ ద్వారా మీ శరీరం అంతటా ఫైబర్‌ను తరలించడంలో సహాయపడుతుంది. మనం తినే ఆహారం ద్వారా మన శరీరానికి పోషకాలు అందడం ఖాయం. అయితే జామ, అరటి, యాపిల్ వంటి కొన్ని పండ్లను తిన్న వెంటనే నీళ్లు తాగకూడదంటున్నారు.

**పిండి పదార్థాలు తిన్న వెంటనే నీరు తాగవద్దు:** బ్రెడ్, పాస్తా, బంగాళదుంపలు వంటి పిండి పదార్థాలు తిన్న వెంటనే నీళ్లు తాగడం ఆరోగ్యానికి మంచిది కాదు. భోజనంతో పాటు నీరు ఎక్కువగా తాగడం వల్ల కూడా అజీర్ణం ఏర్పడుతుంది. ఏది ఆరోగ్యానికి మంచిది కాదు.

**హెవీ, స్పైసీ ఫుడ్ తిన్న వెంటనే చల్లటి నీరు తాగడం మానుకోండి:** తిన్న వెంటనే చల్లటి నీరు తాగడం వల్ల జీర్ణక్రియపై హానికరమైన ప్రభావం ఉంటుంది. చల్లటి నీరు జీర్ణవ్యవస్థను షాక్ చేస్తుంది. ఇది జీర్ణక్రియ ప్రక్రియను నెమ్మదిస్తుంది. మీ శరీరం ఆహారం నుంచి పోషకాలను గ్రహించడం కష్టతరం చేస్తుంది. అందుకే మీరు చల్లటి నీరు తాగాలనుకుంటే భోజనం చేసిన అరగంట తర్వాత తాగండి.

**హెవీ ఫుడ్ తిన్న తర్వాత హెర్బల్ టీ తాగాలి:** మీరు మంచి జీర్ణక్రియ, హైడ్రేటెడ్ గా ఉండటానికి పరిష్కారం కోసం చూస్తున్నట్లయితే, మీరు భోజనం తర్వాత హెర్బల్ టీని తీసుకోవాలి. అల్లం, పుదీనా, చమోమిలే వంటింటి మూలికలతో చేసిన టీలు జీర్ణక్రియకు సహాయపడతాయి. మంటను తగ్గించడంలో ప్రయోజనకరంగా ఉంటాయి. మీరు ఎంత హెవీగా, స్పైసీగా తిన్నా, వేడి వేడి హెర్బల్ టీ తాగడం వల్ల మీ శరీరం, మనస్సు ప్రశాంతంగా ఉంటాయి. అలాగే, ఇది జీర్ణక్రియ ప్రక్రియను చక్కగా ఉంచుతుంది .శరీరానికి విశ్రాంతి కూడా లభిస్తుంది.

## ఘనంగా పింగళి వెంకయ్య జయంతి వేడుకలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహానుభావులు మహనీయులు స్వతంత్ర సమరయోధులు మన జాతీయ జెండా రూపకర్త శ్రీ పెద్దలు పింగళి వెంకయ్య గారి జయంతి వేడుకల కార్యక్రమాన్ని అంబరాన్ని అంటే సంబరాలతో శుక్ర వారం విశాఖ దక్షిణ నియోజకవర్గం 35 వ వార్డు లో గల టిడిపి కార్యాలయంలో కార్పొరేటర్ విలూరి భాస్కరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో 35వ టిడిపి నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు పార్టీ శ్రేణులు పాల్గొనడం జరిగినది.

# స్నేహం ఓ మధురం..! స్నేహం ఓ వరం..!!




స్నేహాని కన్న మిన్న లోకాన లేదురా.. కడదాక నీడలాగ నిను వీడి పోదురా..,దోస్త్ మేరా దోస్త్ తూహీ మేరా జాన్.. వాస్తవం రా దోస్త్.. నువ్వే నా ప్రాణం" అంటూ సినీ కవులు కవిత్వం రాసినా.. స్నేహానికి ఉన్న గొప్పదనం ఎన్ని రకాలుగా చెప్పినా వర్ణించేందుకు వీలుకానిదే...! అమ్మ అనే పదం తర్వాత ఆత్మీయతను ధ్వనింపజేసే ఏకైక పదం స్నేహం. స్నేహం అనేది ఆ దేవుడిచ్చిన గొప్ప వరం. అమ్మా, నాన్న, అక్క, తమ్ముడు, చెల్లెలు, అన్న మొదలైన బంధాలను ఆ దేవుడే సృష్టించి ఇచ్చినా స్నేహితులను మాత్రం మననే ఎంచుకోమన్నాడు. అందుకే మంచి స్నేహాన్ని సంపాదించుకుని భద్రంగా కాపాడుకుంటే అది మన జీవితాన్ని సంతోషంగా ఉంచుతుంది. అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం గొప్పదనం ఏంటో తెలుసుకునే ప్రయత్నం చేద్దాం..!!

స్నేహితుడి కోపాన్ని..లోపాన్ని భరించడమే నిజమైన స్నేహం..!

ఎదుటి వాడిలోని కోపాన్ని, లోపాన్ని భరించే వాడే నిజమైన స్నేహితుడు అంటారు. స్నేహం అనేది ఇలా ఉండాలి, అలా ఉండాలి అంటూ దానికి ఒక నిర్దిష్టమైన లెక్కలు, అంచనాలు ఉండవు. మనకు గురువులా బోధించి, దారి చూపి, తప్పు చేసినప్పుడు మందిలించే వ్యక్తి నిజమైన స్నేహితుడు. మంచి స్నేహితుల మధ్య ఎటువంటి మొహమాటాలు, రహస్యాలు ఉండవు. అవసరమైనప్పుడు నిస్సంకోచంగా తమ కష్టసుఖాలు ఒకరికొకరు పంచుకుంటారు. కష్ట సమయంలో కలత చెందిన మనసుకి వెన్నలా చల్లదనాన్ని, ప్రశాంతతను కలిగించే దివ్య ఔషధం స్నేహం.

తమకు అవసరమైనప్పుడు కనీసం మాట సాయం చేయడానికైనా ఆప్తమిత్రులు ఉన్నారనే భావం మన కష్టాల తీవ్రతను తగ్గిస్తుంది. వారితో చర్చించి సమస్యకు పరిష్కారం కనుక్కొనాలనే ఆలోచనను కూడా కలిగిస్తుంది.

**కంటికి దూరమైనా మనసుకు దగ్గరగా ఉండేదే స్నేహం..!**

ప్రతీ రోజు మాట్లాడుకోకున్నా అవసరమైనప్పుడు మనకు ధైర్యం, ఓదార్పు చెప్పే నేస్తం ఉన్నాడనే నమ్మకం మనకు కొండంత ధైర్యాన్ని, మనసుకు ఉపశమనాన్ని ఇస్తుంది. అందుకే నిజమైన స్నేహితుడు కంటికి దూరమైనా మనసుకు దగ్గరగా ఉంటాడు అంటారు. ఒక్కోసారి కుటుంబసభ్యులతో కూడా చెప్పుకోలేని సమస్యలను ఆత్మీయ స్నేహితుల??" నిర్మొహమాటంగా చర్చించుకోవడం స్నేహితుల మధ్య జరిగే అతి సాధారణ ప్రక్రియ. ఇక ఈ స్నేహితుల రోజు వెనుక ఉన్న కథ ఏంటో ఒకసారి తెలుసుకుందాం..! 1935వ సంవత్సరం ఆగస్ట్ మొదటి శనివారం రోజున అమెరికా ప్రభుత్వం చేతిలో హతమైన తన స్నేహితుడిని మర్చిపోలేని మరో స్నేహితుడు ఆ తరువాత రోజైన ఆదివారంనాడు ఆత్మహత్య చేసుకుని చనిపోయాడు. దీనికి చలించిపోయిన అమెరికా ప్రభుత్వం ఆగస్ట్ మొదటి ఆదివారాన్ని "ఇంటర్నేషనల్ ఫ్రెండ్‌షిప్ డే"గా ప్రకటించింది.

**సృష్టిలో అమ్మ తర్వాత కమ్మనైన పదం స్నేహం..!**

**సృష్టిలో అమ్మ తర్వాత కమ్మనైన పదం స్నేహం..!**

ఇక అప్పటినుంచి ఈ ఫ్రెండ్‌షిప్ డే అలా అలా వ్యాపిస్తూ విశ్వవ్యాప్తమయ్యింది. స్నేహం అనేది ఇద్దరు పరిచయస్తుల మధ్య మాత్రమే ఉండే బంధం కాదు. కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు.... ప్రతీ వ్యక్తిలో ఉండాల్సిన ముఖ్యమైన భావన. స్నేహం అనేది ఉన్నప్పుడు కుటుంబ సభ్యుల మధ్య పొరపచ్చాలు తగ్గి ఒకరినొకరు అర్థం చేసుకుని మసులుకునే అవకాశాలు మెండుగా ఉంటాయి. దీనివలన సమస్యలు తీవ్ర రూపం దాల్చకముందే పరిష్కారమవుతాయి. స్నేహంగా ఉన్నప్పుడు అనుమానం, కోపం, ద్వేషం కూడా దరిదాపులకు రావడానికి జంకుతాయి. కాని ఒక్కోసారి స్నేహం కూడా దుర్వినియోగం అయ్యే అవకాశాలు చాలా ఉంటాయి. అందరినీ స్నేహితులని నమ్మి మోసపోవడం కంటే ముందే జాగ్రత్త పడడం మంచిది.

**స్నేహాన్ని అడ్డం పెట్టుకుని మోసం చేసే నకిలిగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి..**

ప్రతీదానికి మంచి చెడు ఉన్నట్టే స్నేహం విషయంలోనూ ముందు జాగ్రత్త, నమ్మకం చాలా ముఖ్యం.. యువతీ, యువకులే కాక అరమరికలు లేని స్నేహానికి గుర్తుగా ప్రాథమిక పాఠశాలల్లో చదివే విద్యార్థులు సైతం ఎంతో ఉత్సాహంగా ఈ రోజును జరుపుకుంటారు. ఈ రోజుల్లో "అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం" యువత మధ్య పెద్ద క్రేజ్‌గా మారింది. తమ స్నేహితులను కలవడానికి ఎంతో ఉత్సాహం చూపిస్తారు. స్నేహితుల ఇళ్లకు వెళ్లి ఫ్రెండ్‌షిప్ బ్యాండ్‌లు కడుతుంటారు. ఇలాగే స్నేహంలోని సరిగమలను ఆస్వాదిస్తూ.. చిన్నా, పెద్దా బేధం లేకుండా... ఈ స్నేహ మధురిమలను కలకాలం నిలుపుకోవాలని మనసారా కోరుకుందాం...!!

# ఆ నిధి... ఎవరిది?





సిరిదేవతను మనువాడిన హరికి.. ఐహికమైన భాగ్యాలెందుకు?కుబేరుడికే వరాలిచ్చిన మహాదాతకు.. ధన, కనక, వస్తు, వాహనాలతో నిమిత్తమేమిటి? శేషతల్పశాయి విశేష సంపదకు.. సర్పబంధ సంరక్షణ అవసరమా? తిరువనంతపురం అనంత పద్మనాభస్వామి ఆలయ సంపదలూ, పూరీ జగన్నాథుడి ఆభరణాల లెక్కింపులూ, ఏడుకొండలవాడి ఆస్తిపాస్తుల చిట్టాలూ వార్తలకెక్కిన ప్రతిసారీ సాధారణ భక్తుడి మనసులో అనేక సందేహాలు. నిజానికి, నాటి ఆలయాలు పూజలకో ప్రసాదాలకో పరిమితం కాలేదు. ఆర్థిక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక శక్తి కేంద్రాలుగా విలసిల్లాయి. పరమాత్ముడి సంపదల లక్ష్యం సామాన్యుడి సంక్షేమమే అని చాటిచెప్పాయి.

తిరుమల, పూరీ, తిరువనంతపురం.. మూడూ వైష్ణవ క్షేత్రాలే. అలంకార ప్రియో విష్ణుః అంటారు. ఆ సుందరమూర్తి సింగారానికి అనేకానేక ఆభరణాలు చేయించారు నరపతులూ గజపతులూ. ఇవి కాకుండా.. వజ్రవైఢూర్యాది సంపద ఉండనే ఉంది. అదనంగా మణుగులకొద్దీ బంగారం, వేవేల వెండికాసులు. కాబట్టే, దేశంలోని సుసంపన్న దేవాలయాల్లో ముందువరుసలో నిలిచాయి. పురాణ ప్రశస్తి, ఆలయ ఐతిహ్యం విషయంలో దేని ప్రత్యేకత దానిదే. ఆయా ప్రాంతాల ప్రజల సాహిత్య, సాంస్కృతిక, ఆధ్యాత్మిక, సామాజిక జీవితాలతో మమేకమైన క్షేత్రాలివి.

**కలియుగ వైకుంఠమే..**

**దివ్యోయం పర్వతేంద్రస్తు**
**న పునః ప్రాకృతో గిరిః**
**స్వరూపం తస్య శైలస్య**
**నతుజానంతి మానుషాః ..**

'ఈ కొండ సామాన్యమైంది కాదు. సాక్షాత్తూ ఉపనిషత్ స్వరూపం' అంటుంది వరాహపురాణం. లక్షల సంవత్సరాల క్రితం ఇంకిపోయిన ఓ మహాసముద్ర గర్భమే నేటి ఏడుకొండలని చెబుతారు భౌగోళికశాస్త్ర నిపుణులు. ఆళ్వార్లు మాత్రం వేంగడమని వ్యవహరించారు. విజయనగర ప్రభువుల ఏలుబడి నాటికి ఈ వైష్ణవ క్షేత్రం 'తిరుమల'గా సుప్రసిద్ధమైంది. తొలిరోజుల్లో స్వామి ఏమంత శ్రీమంతుడు కాదు. బంగారు గోపురాలూ, వెండి తాపడాలూ లేనేలేవు. ఓ చిన్నపాటి మంటపంపై మూలవిరాట్టు కొలువై ఉండేవాడని ప్రాచీన తమిళ గ్రంథం 'శిలప్పదికారం' చెబుతోంది. ఆ సంగతి తొండమాన్ చక్రవర్తి దృష్టికి వెళ్లినట్టుంది. మందీమార్బలంతో వెళ్లి స్వామిని దర్శించుకున్నాడు. ఆనందనిలయ ప్రాంగణం ఆయన నిర్మించిందే కావచ్చు. ఆ తర్వాత పల్లవరాణి సామవై భూరి విరాళాలు ఇచ్చింది. విజయనగర పాలకులకైతే.. శ్రీనివాసుడు సకల శుభప్రదాత. రాజ్య సంరక్షకుడు. వైరి భంజనుడు. ముద్గల్ కోటను ఆక్రమించుకున్న ఆనందంలో శ్రీవారికి ప్రత్యేక బ్రహ్మోత్సవాలు నిర్వహించాడు బుక్కరాయలు. విజయనగరం కోటగోడ నిర్మాణం పూర్తయిన సందర్భంగా రెండు గ్రామాల ఆదాయాన్ని ఆలయ ఖజానాకు జమ చేశాడు రెండో దేవరాయలు. ఆంధ్రభోజుడు కృష్ణదేవరాయలు మొత్తం ఏడుసార్లు ఏడుకొండల యాత్ర చేశాడు. నవరత్న కిరీటాలు, హారాలు, వెండి పళ్లాలు, స్వర్ణ పాత్రలు కానుకగా సమర్పించాడు. అన్నీ కలిసి ఆ దేవదేవుడి సంపద ఎనిమిదో కొండలా పేరుకుపోయింది.

**'అనంత' మూర్తి..**

తిరువనంతపురంలోని పద్మనాభస్వామిని అనంతుడిగా, అచ్యుతుడిగా, అవ్యయుడిగా కీర్తించాయి పురాణాలు. కేరళలోని ఈ ఆలయానికి ఐదువేల ఏళ్ల చరిత్ర ఉంది. ఆ సుందర శయన మూర్తిని పన్నెండువేల సాలగ్రామాలతో తీర్చిదిద్దినట్టు ఐతిహ్యం. దేవుడి అపార సంపదలు కుబేరుడికే అసూయ పుట్టిస్తాయి. ఈ వైభోగానికి భౌగోళిక పరిస్థితులూ కలిసొచ్చాయి. అప్పట్లో కేరళ తీరం నుంచే ప్రపంచదేశాలకు సుగంధ ద్రవ్యాలు వెళ్లేవి. అందుకు రెట్టింపు బంగారం దిగుమతి అయ్యేది. అందులో దైవ భాగంగా కొంత అనంతుడికి చేరేది. చేర, చోళ, పాండ్య, పల్లవ పాలకులూ పద్మనాభుడికి వెలకట్టలేనన్ని కానుకలు ఇచ్చారు. ట్రావెన్‌కోర్ మహారాజు మార్తాండ వర్మ తనను తాను పద్మనాభ దాసుడిగా ప్రకటించుకుని.. పరమాత్ముడికే పట్టాభిషేకం జరిపించాడట. స్వాతంత్ర్యం తర్వాత.. ట్రావెన్‌కోర్ సంస్థానం భారతదేశంలో అంతర్భాగమైంది. ఇందిరాగాంధీ సర్కారు రాజాభరణాల్ని రద్దు చేసిన తర్వాత.. మాజీ పాలకులు ప్రత్యేక హోదాను కోల్పోయారు. పాలన పట్టుతప్పింది. ఆలయ రహస్యాలు ఒక్కొక్కటిగా బయటికొచ్చాయి. వ్యాజ్యాలు పెరిగాయి. 'నేలమాళిగలను తెరవాల్సిందే, ఆ సంపదను లెక్కగట్టాల్సిందే'.. అని గట్టిగా తీర్పునిచ్చింది సర్వోన్నత న్యాయస్థానం. అలా, దశాబ్దాల తర్వాత.. రహస్య ద్వారాలు తెరుచుకున్నాయి.

**సర్వం జగన్నాథం..**

ఒడిశాలోని పూరీ జగన్నాథుడు పురాణ పురుషుడు. శ్రీకృష్ణ పరమాత్మ అంశగా అభివర్ణిస్తారు. పన్నెండో శతాబ్దంలో అనంతవర్మ చోడగంగదేవుడు ఆలయ నిర్మాణాన్ని ఆరంభిస్తే.. అతని మనవడు అనంగ భీమదేవుడు ఆ మహత్కార్యాన్ని పూర్తి చేశాడు. వారి వారసులు సైతం స్వామికి అపారమైన కానుకలు సమర్పించారు. అందులోనూ కపిలేంద్రదేవుడు జగన్నాథుడిని తన విజయ సారథిగా భావించాడు. రాజ్య విస్తరణకు నలుదిక్కులా సైన్యాన్ని పంపాడు. శత్రురాజుల నుంచి వసూలు చేసిన సంపదల్ని స్వామి పాదాల ముందుంచాడు. తర్వాత వచ్చిన పురుషోత్తమ్‌దేవ్ హయాంలోనూ చాలానే పోగైంది. తాజాగా ప్రాచీన భాండాగారంలోంచి తరలించింది ఆ ధన, కనక, వస్తు రాశినే.

**ఆలయమే అంతరాత్మ**

వేదమే జీవననాదమైన రోజులవి. ఆలయ నగరాలు ఆధ్యాత్మిక రాజధానులుగా వెలుగొందిన సమయమది. దేవుడి కొప్పెరలోని అపార సంపదలు ప్రజాసంక్షేమానికే ఉపయోగపడేవి. దేవాలయ ఆవరణల్లో నిత్యాన్నదానాలు జరిగేవి. వేద పాఠశాలలు నడిచేవి. పరమాత్మ ప్రేరణతో ఆలయ పాలకులు.. చెరువులు తవ్వించారు. సత్రాలు కట్టించారు. పూజారులు, వంటవాళ్లు, వాద్యకారులు, వేదపండితులు.. ఇలా ఎంతోమందికి జీవనాధారం లభించేది. తంజావూరు బృహదీశ్వరాలయంలో ఆరొందల మంది పూర్తిస్థాయి ఉద్యోగులు పనిచేసేవారట. అనుబంధంగా ఓ వ్యాకరణ విద్యాలయమూ నడిచేదట. సుప్రసిద్ధ సోమనాథ క్షేత్రం పదివేల గ్రామాలకు ఆధారంగా నిలిచిందంటారు. కరవుకాటకాల సమయంలో.. ప్రజల ఉపాధే లక్ష్యంగా ఆలయ విస్తరణ పనులు చేపట్టేవారు. మంటపాలూ, ప్రాకారాలూ నిర్మించేవారు. ప్రధాన ఆలయాలు బ్యాంకింగ్ సేవలనూ అందించేవని అంటారు 'ఎకనమిక్ కండిషన్స్ ఇన్ సదరన్ ఇండియా' రచయిత అప్పాదొరై. దీనివల్ల భాండాగారంలోని ప్రతి పైసా సద్వినియోగం అయ్యేది. రైతులకూ, చిరు వ్యాపారులకూ నామమాత్రపు వడ్డీకే రుణాలు అందేవి. గుళ్లోనే న్యాయపీఠాలూ ఉండేవి. అక్కడికక్కడ చిన్నాపెద్దా వివాదాలు పరిష్కరించేవారు. కర్ణాటకలోని ధర్మస్థల క్షేత్రం ప్రధానాధికారి తీర్పుకు మేజిస్ట్రేట్ జడ్జిమెంట్‌తో సమానమైన గుర్తింపునిచ్చింది బ్రిటిష్ ప్రభుత్వం. యుద్ధ సమయంలో మహిళలూ, పిల్లలూ, వృద్ధులూ దేవ స్థానాల్లోనే తలదాచుకునేవారు. భారతీయ రణనీతి ప్రకారం.. దేవుడి సన్నిధిలో శత్రువుకైనా హాని తలపెట్టకూడదు. దుర్భిక్ష పరిస్థితులూ, దీర్ఘకాలిక యుద్ధాల వల్ల ఖజానా నిండుకుని, పాలన స్తంభించిన సమయంలోనూ దేవుడి సొమ్మే ఆదుకునేది. చంద్రగిరి రాజధానిగా పాలించిన అరవీడు వంశస్థులు.. రాజ్యంలో ఆర్థిక సంక్షోభం తలెత్తిన ప్రతిసారీ శ్రీవారిని శరణువేడేవారు. దేవుడి పేరున వాగ్దానపత్రం రాసిచ్చి కోట్లకొద్దీ సంపదను రాజధానికి తరలించేవారు.

**సకల సంపదలూ..**

అప్పటి పరిస్థితులు అలా ఉండేవి మరి! దుర్భేద్యమైన కోటలో నివసిస్తున్నా.. అధినాయకుడిలో అంతులేని అభద్రత. చుట్టూ రక్షణ వలయం నిర్మించుకున్నా ప్రతిక్షణం శత్రుభయమే. అక్షౌహిణుల సైన్యాన్ని సమకూర్చుకున్నా.. కలలోనూ ప్రత్యర్థి కరవాల విన్యాసమే. ఓ వైపు తరుముకొస్తున్న తురుష్కులు. మరోవైపు ఇరుగుపొరుగు పాలకుల అనైక్యత. అంతఃపుర రాజకీయాలు ఉండనే ఉంటాయి. దీంతో, అలనాటి పాలకులు మానసిక ప్రశాంతి కోసమూ, రాజ్యంలో శాంతి కోసమూ దైవశక్తినే నమ్ముకున్నారు. పరిపూర్ణ శరణాగతిని ప్రదర్శించారు. సామ్రాజ్యాన్ని నలుదిక్కులా విస్తరించినప్పుడు కూడా.. ఆ ఫలాన్నీ, ఫలితాన్నీ ప్రపత్తితో పరమాత్మ పాదాల ముందుంచారు. పట్టాభిషేక సమయంలో, పుత్రోత్సాహ ఆనందంలో దేవుడి సమక్షంలో తులాభారాలు తూగి.. నిజమూర్తికి నిలువెత్తు సంపద నివేదించారు. ధూప, దీపాల కోసం అపార గోసంపదనూ సమర్పించారు.. నిత్య నైవేద్యాల కోసం సంపన్న గ్రామాల పన్ను ఆదాయాన్ని ఆలయ ఖాతాకు మళ్లించారు. పూదోటలూ, తులసీవనాలూ పెంచుకోడానికి ఉదారంగా మాన్యాలిచ్చారు. అక్కడితో తమ బాధ్యత తీరిపోయిందని అనుకోలేదు. అపార సంపదనూ, తరాల సంప్రదాయాలనూ పరిరక్షించడమే లక్ష్యంగా.. యతీంద్రులనూ, మఠాధిపతులనూ ఆలయ నిర్వహణలో భాగం చేశారు. తిరుమలలో రామానుజుల నేతృత్వంలో జియ్యంగార్ వ్యవస్థ అలా నిర్మితమైందే. దాదాపుగా ఇలాంటి లక్ష్యంతోనే కర్ణాటకలోని ఉడుపిలో అష్టమఠాల్ని ఏర్పాటు చేశారు మధ్వాచార్యులు. ఆలయ బాధ్యులు ప్రతి నిత్యం పరమాత్మకు చిట్టాపద్దులు సమర్పించాలని కూడా కట్టడి చేశారు. ఇప్పటికీ, పద్మనాభస్వామి ఆలయ ధర్మకర్తలు రోజా జమాఖర్చుల పుస్తకం పట్టుకుని దేవుడి ఆస్థానానికి వెళ్తారు.

**సభక్తి పూర్వకంగా..**

దేవుడి సొమ్ము తింటే.. రౌరవాది నరకాలు ఖాయమనే భయం ఉండేది ఆనాడు. ఈ నమ్మకానికి సంబంధించి రామాయణంలో ఓ కథ ఉంది. అనగనగా ఓ అయోధ్య పౌరుడు. పేదరికంతో, అనారోగ్యంతో కునారిల్లేవాడు. సాయం కోసం సార్వభౌముడిని ఆశ్రయించాడు. అంతటి సౌమ్యుడికి ఇంతటి దుస్థితి ఎందుకొచ్చిందా అని చింతించాడు రామచంద్రుడు. దివ్య దృష్టితో అంతా తెలుసుకున్నాడు. పూర్వ జన్మలో అతను ఓ ఆలయ పూజారి. రోజూ దీపారాధన తర్వాత చేతికి అంటిన చమురును.. వృథా చేయడం ఎందుకని ఒంటికి పూసుకునేవాడట! ఒక్క చుక్క అయినా సరే, దేవుడి తైలాన్ని సొంతానికి వాడుకోవడం మహాపరాధమే. ఆ పాప ఫలమే మరుజన్మలోనూ వేధించింది. ఆ పాపభీతితోనే మహామహా సార్వభౌములు సైతం ఆలయ మాన్యాల జోలికి వెళ్లేవారు కాదు. ఓ సందర్భంలో తిరుపతిలోని కపిలతీర్థం ప్రాంతంలో అగ్రహారం నిర్మించాలని భావించాడు అచ్యుతరాయలు. భూసేకరణలో భాగంగా శ్రీనివాసుడి భూములను స్వాధీనం చేసుకున్నా.. ప్రతి అంగుళానికీ పరిహారం చెల్లించాడు. ఆ పద్దు కింద రెండువేలా నాలుగొందల పణాలు పరమాత్మ ఖజానాకు సమర్పించాడు. శ్రీవారి సంపదను దుర్వినియోగం చేసిన నేరానికి.. సిద్రప్పయ్యన్ అనే ఉద్యోగిని రాయలవారు కొలువు నుంచి తొలగించినట్టూ, అతని ఆస్తిపాస్తులన్నీ స్వాధీనం చేసుకున్నట్టూ ఆధారాలున్నాయి. ఇలాంటి సంఘటనలే, ప్రజల్లో ఆలయ వ్యవస్థల పట్ల నమ్మకాన్ని పెంచాయి. తమ ముడుపులు సద్వినియోగం అవుతాయనే విశ్వాసం కలిగించాయి. దీంతో దేవాలయాల రాబడి పెరిగింది.

**నమ్మకానికి బీటలు..**

అనూహ్య రాజకీయ పరిణామాలు ఆలయ ఆర్థిక వ్యవస్థను కుదేలు చేశాయి. విజయనగర సామ్రాజ్యం కుప్పకూలిపోయింది. కేరళలో రాజ కుటుంబం ప్రభ మసకబారింది.

ఉత్కళ తీరంలోనూ అనేక మార్పులు. ముస్లిం పాలకుల దండయాత్రలన్నీ ఆలయ సంపదలే లక్ష్యంగా సాగాయి. అందినంత దోచు కున్నారు. అవసరమైతే రక్తపాతాలూ సృష్టించారు. ఆ సంక్షోభ సమయంలో తరాల సంపదలనూ కాపాడుకోవడం ధర్మకర్తల తక్షణ కర్తవ్యమైంది. మూడో కంటికి తెలియకుండా నేల మాళిగలో భద్రపరిచారు. ఆ రహస్యం బయటికి పొక్కకుండా జాగ్రత్తపడ్డారు. అంతటి సంక్లిష్ట పరిస్థితుల్లోనూ తిరుమల, పూరీ, తిరువనంతపురం ఆలయాలు పాశ్చాత్య శక్తుల దాడులను తట్టుకుని నిలిచాయి. కొన్నిచోట్ల ప్రజలే ఆయుధాలు పట్టి ఆలయాల్ని బతికించుకున్నారు. మరోవైపు.. ఆలయ సంపదల గురించి కథలు కథలుగా విన్న పోర్చుగీసు, డచ్చి, బ్రిటిష్ వ్యాపారుల కళ్లు దేవుడి సొమ్ముపై పడ్డాయి. పోర్చుగీసు గవర్నర్ అఫోన్సో డీ అల్బుకర్క్ గోవాపై పెత్తనం సాధించగానే.. తిరుమల ఆలయాన్ని లక్ష్యంగా చేసుకున్నాడు. దాడికి పోర్చుగల్ రాజు అనుమతి కూడా తీసుకున్నాడు. రెండున్నరవేలమంది సైనికులతో కొంతదూరం సముద్ర మార్గంలో ప్రయాణించి. ఆపైన భూమార్గంలో ఏడుకొండలు చేరుకోవాలన్నది పన్నాగం. కానీ, కొంతదూరం వెళ్లేసరికి సముద్రంలో అల్లకల్లోలం ఏర్పడింది. చాలామంది అస్వస్థులు అయ్యారు. దీంతో వెనక్కితగ్గాడు. అబ్రహాం రోగేరియస్ అనే డచ్ యాత్రికుడు తన రచనలో ఈ విషయాన్ని ప్రస్తావించాడు. స్థానిక పరిస్థితులను అవకాశంగా మార్చుకుని.. ఈస్ట్ ఇండియా కంపెనీ తిరుమల ఆలయం మీద పెత్తనం సాధించింది. ఆ తర్వాత అధికారం బ్రిటిష్ సర్కారు చేతికొచ్చింది. క్రమంగా మహంతులు చేజిక్కించుకున్నారు. స్వాతంత్ర్యం తర్వాత తిరుమల తిరుపతి దేవస్థానాల పేరుతో పాలక మండలి ఏర్పాటైంది.

శతాబ్దానికోసారి మాళిగల్లోని సంపదను చూసుకుని మురిసిపోవడం కాదు. తరాల సొత్తు భద్రంగా ఉందని పొంగిపోవడమూ కాదు. అలనాటి ఆలయ ఆర్థిక వ్యవస్థను స్ఫూర్తిగా తీసుకోవాలి. హుండీ ఆదాయం ఆధారంగా కాకుండా.. మారిన జీవితాలను బట్టి క్షేత్ర ప్రాధాన్యాన్ని గుర్తించాలి. సామాన్యుల కోసం గుడి గుండె తలుపులు తెరుచుకోవాలి. అప్పుడే సర్వోత్తముడు సంతోషిస్తాడు. అన్నమాచార్యుల మాటల్లో చెప్పాలంటే..

**'త్రికరణ శుద్ధిగ చేసిన పనులకు లోకము మెచ్చును. దేవుడు మెచ్చును'.**

**అత్యంత ధనిక ఆలయాలు!**

కోరికల చిట్టాతో వరుసలుకట్టే భక్తుల ముడుపులూ, కానుకలే దేవస్థానాలకు కోటి వరాలు అవుతున్నాయి. ఆయా ఆలయాల హుండీలు నిండుకుండలను తలపిస్తున్నాయి. స్వర్ణాభరణాలూ, వజ్ర వైఢూర్యాలూ దేవుడి ఖజానాకు కొత్త కళ తెస్తున్నాయి. ఆ జాబితాలోని కొన్ని క్షేత్రాలు..

**తిరుమల వేంకటేశ్వరుడు**

ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి జిల్లాలో.. ఏడుకొండలపైన కొలువైన వేంకటేశ్వరుడు తెలుగువారి ఇలవేల్పు. ఏటా లక్షలాది భక్తులు స్వామిని దర్శించుకుంటారు. వెలకట్టలేని కానుకలు సమర్పించుకుంటారు. మొక్కులు తీర్చుకుంటారు. ఓ లెక్క ప్రకారం, లక్ష్మీపతి స్థిరచరాస్తుల విలువ రూ.మూడు లక్షల కోట్ల పైమాటేనని చెబుతారు.

**అనంత పద్మనాభస్వామి ఆలయం**

కేరళ రాజధాని తిరువనంతపురంలోని పద్మనాభస్వామి ఆలయం... సుసంపన్న దేవస్థానంగా పేరు తెచ్చుకుంది. ఈ ప్రాచీన క్షేత్రంలోని నేలమాళిగల్లో అపార సంపదలు బయటపడ్డాయి. అమూల్యమైన ఆభరణాలూ, రత్నాలూ, పురాతన వెండి విగ్రహాలూ వెలుగులోకి వచ్చాయి. పద్మనాభుడి సంపద విలువ రూ.లక్షా ఇరవైవేల కోట్లని అంచనా.

**గురువాయూర్**

కేరళ త్రిస్సూర్ జిల్లాలోని గురువాయూర్ శ్రీకృష్ణ మందిరం సుప్రసిద్ధం, సనాతనం.. ఇక్కడి మూలవిరాట్టును బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ఆరాధించారని ఐతిహ్యం. గురువాయూరప్ప దాదాపు రూ. 2,500 కోట్లకు అధిపతి.

**షిర్డీ సంస్థానం**

దేశంలోని అత్యంత సంపన్న దేవాలయాల్లో మహారాష్ట్రలోని షిర్డీ సాయిబాబా ఆలయం ఒకటి. అన్ని మతాలవారూ సాయిని దర్శించుకుంటారు. షిర్డీ సాయి సంస్థాన్ ఆస్తిపాస్తులు ఉజ్జాయింపుగా రూ. 1800 కోట్లు.

**వైష్ణోదేవి ఆలయం**

వైష్ణోదేవి ఆలయం శక్తి పీఠాల్లో అత్యంత శక్తిమంతమైనదని చెబుతారు. జమ్ము-కశ్మీర్‌లోని కట్రాలో ఉందీ క్షేత్రం. ఈ ఆలయ సంపద విలువ రూ.500 కోట్లు...ఇవేకాదు, ముంబయిలోని సిద్ధి వినాయక ఆలయం, తమిళనాడులోని మదుర మీనాక్షి ఆలయం, గుజరాత్‌లోని సోమనాథ్ దేవాలయం కూడా సంపదలో ముందువరుసలో ఉన్నాయి. తాజా లెక్కింపుల తర్వాత పూరీ క్షేత్రం కూడా ఈ జాబితాలో చేరుతుందేమో!

# ముత్యాలమ్మ పాలెం పంచాయతీలో పారిశుద్ధ్య పనులు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం పంచాయతీ పరిధిలో గల, సమ్మంగిపాలెం, జాలారిపేట ,దిబ్బపాలెం, ముత్యాలమ్మ పాలెం గ్రామాలలో శనివారం పారిశుధ్య పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి గ్రామ సర్పంచ్ ,ఉమ్మడి జిల్లా పంచాయతీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు చింతకాయల సూజాత ముత్యాలు ఆధ్వర్యంలో డ్రైనేజీలలో మురుగు నిల్వలను తొలగించి గ్రామాలలో విధులను క్లీన్ చేయించి ప్రజలను అనారోగ్య బారిన పడకుండా తగు చర్యలు తీసుకున్నట్లు సర్పంచ్ తెలిపారు.

వాతావరణ మార్పులు , వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పారిశుధ్యం క్షీణించి ,దోమలు విజృంభించి సీజనల్ వ్యాధులు విజృంభించే ప్రమాదాన్ని దృష్టిలో పెట్టుకొని ముందస్తు చర్యల్లో భాగంగా మురుగు నీటి కాలువలను మరియు ప్రదాన వీధులను శుభ్ర పరిచారు, రోడ్డు కు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను తొలిగించారు ,గ్రామంలో,కాలువలు శుభ్రపరిచిన అనంతరం కాలువలలో మరియు నీరు నిల్వ ఉండే ప్రదేశాలలో బ్లీచింగ్ పౌడర్ ను చల్లి దోమలు వ్యాప్తి చెందకుండా అరికడుతున్నారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలు తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పర్యావరణం కలుషితం కాకుండా ప్రతీ ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపిటీసి చింతకాయల అమ్మోరు ,మండల కోఆప్షన్ సభ్యులు మైలపల్లి అప్పన్న, వైస్ ప్రెసిడెంట్ సూరాడ పెంటయ్య, మాజీ కోపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ సూరాడ ముత్యాలరావు వార్డు మెంబరు ఒలిశెట్టి పొల్లమ్మ ,సొసైటీ మత్స్యకార నాయకులు ఒలిశెట్టి తాతారావు ,గ్రామ నాయకులు సమ్మంగి సోమేశ్వరరావు, ఒలిశెట్టి అప్పలరాజు ,కణితి చినసోమేశ్వరరావు, సమ్మంగి, అప్పలరాజు ,చింతకాయల దేముడు, సమ్మంగి ముత్యాలు మరియు పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సమరసత సేవా ఫౌండేషన్ మండల సమావేశం



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరవాడ మండలం విస్తృత స్థాయి సమావేశం శనివారం సినిమా హాల్ జంక్షన్ శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం లో నిర్వహించారు. పరవాడ ఖండం ధర్మం ప్రచారక్ వెన్నల అప్పలనాయుడు మాట్లాడుతూ గత నెలలో జరిగిన కార్యక్రమాల గురించి ఈ నెలలో జరగవలసిన కార్యక్రమాల గురించి మాట్లాడటం జరిగింది. ప్రతినెల ఒకటి నుంచి 5వ తేదీ లోపు మండల సమావేశాలు జరగాలి. ఈనెల లో ఆరవ తేదీ నుంచి పదో తేదీ గ్రామ ధార్మిక సమితి సమావేశాలు జరగాలి ఏకాదశికి నగర్ సంకీర్తన ప్రతీ పౌర్ణానికి సామూహిక హారతి గ్రామంలో ఉండే ప్రజలందరూ కలిసి దేవాలయ కేంద్రంగా ఆర్తి కార్యక్రమం చేయాలి 15 నుంచి 20వ తేదీ లోపు మండల కేంద్ర సమావేశాలు, కుల పెద్దలు సమావేశాలు జరగాలి, ఈనెల 19వ తేదీన రాఖీ పౌర్ణమి శ్రావణ పౌర్ణమి కూడా అంటారు ప్రతి గ్రామంలో రెండు దేవాలయ కేంద్రాలుగా కార్యక్రమం జరగాలి దేవాలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు కార్మిక సమితి సభ్యులు పాల్గొనాలి. 19వ తేదీన రక్షాబంధన్ ప్రతి ఒక్కరు ఒకరితో ఒకరు రాఖీ కట్టుకొని నేను నీకు రక్ష నీవు నాకు రక్ష మనిద్దరం కలిపి ఈ దేశానికి ధర్మానికి ఈ సంస్కృతికి రక్షగా ఉండాలని ప్రతిజ్ఞ దేవాలయం కేంద్రంగా చేయాలి. పతి వారం దేవాలయ కేంద్రంగా భజన సత్సంగం జరగాలి. అన్ని కార్యక్రమాలు దేవాలయ కేంద్రంగా జరిగేటట్టుగా ఆ గ్రామంలో ఉండే ప్రజలందరూ దేవాలయ కమిటీ సభ్యులు అందరూ పెద్దలు కలిసి సహకరించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల మహిళా కన్వీనర్ పెదపాటి కృష్ణవేణి సహ కన్వీనర్ బొద్దపు పూర్ణ, దళాయి లక్ష్మి, మండల సహకన్వీనర్ పైల శ్రీను, దాలిబోయన సంజీవరావు, పెదపాటి రామచంద్రరావు, మోటూరు హరిబాబు, కట్టా ఆదినారాయణ, అప్పలనాయుడు, సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి బొత్సను అభినందించిన మాజీ సర్పంచ్ చుక్క



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** ఉమ్మడి విశాఖ జిల్లా స్థానిక సంస్థల వైయస్సార్సీపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా బొత్స సత్యనారాయణ ని ఎంపిక చేసిన సందర్భంగా పరవాడ మాజీ సర్పంచ్, జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ , రాష్ట్ర సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు , జడ్పీటీసీ పైల సన్యాసిరాజు సమక్షం లో వారి స్వగృహం నందు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి శుభాభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా అందరూ కలిసికట్టుగా పనిచేసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపునకు కృషి చేయాలనీ బొత్స అన్నారు.

# మహా వృక్షాలను కాపాడం మన భాద్యత

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా వృక్షాలను కాపాడం మన భాద్యత అని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం కోరారు. శనివారం ఉదయం రైల్వేస్టేషన్ కు చేరువలో విశ్రాంత గృహం వద్ద 1887 లో బొంబాయి నాగపూర్ రైల్వే లైన్ నిర్మాణం సమయంలో కార్మికులకు నీడ కోసం నాటిన మొక్కల్లో ఒక దానికి వృక్షాబందన్ కార్యక్రమం నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడారు. బిష్ణోయ్ తెగవలే చెట్లను కాపాడుకోవాలి అన్నారు . చిప్కో ఉద్యమం వలె వృక్షాలు కాపాడుకునె ఉద్యమం ముందుకు సాగాలని కోరారు. పిప్లాంత్రి లో వలె ఆడబిడ్డ పుడితే మొక్కలు నాటి పెంచాలి. అంతే కాదు మగబిడ్డ పుట్టినా, ప్రతి ఒక్కరూ తమ పుట్టిన రోజు సందర్భంగా మొక్కలు నాటి పెంచి పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వనమాలి గార్డనర్స్, సమతా డిగ్రీ కళాశాల విద్యార్థులు, విఎస్ కృష్ణ డిగ్రీ కళాశాల హరిత కృష్ణ ఎకో క్లబ్ ప్రతినిధులు, ఫోలక్స్ సంస్థ విద్యార్థులు పాల్గొనడం ఆనందదాయకం అన్నారు.

ప్రకృతి ఆధారిత వ్యవసాయదారుల సంఘం జిల్లా అధ్యక్షులు దాట్ల సుబ్రహ్మణ్య వర్మ మాట్లాడుతూ ప్రతి వృక్షాన్ని కాపాడుకోవాలి అని కోరారు. పూర్వం బిష్ణోయ్ ఉద్యమం రాజస్థాన్‌లో సుమారు 290 సంవత్సరాల క్రితం అంటే 18వ శతాబ్దం ప్రారంభంలో బిష్ణోయ్ కమ్యూనిటీచే ప్రారంభించబడింది. జోధ్‌పూర్ మహారాజు అభయ్ సింగ్ ఆదేశాల మేరకు చెట్లను నరికి వేయకుండా కాపాడే ప్రయత్నంలో అమృతా దేవి అనే మహిళ నేతృత్వంలోని 84 గ్రామాలకు చెందిన ప్రజానీకం తమ ప్రాణాలను అర్పించింది. ఆమె ముగ్గురు కుమార్తెలు అసు, రత్ని, భగు కూడా తల్లికి అండగా నిలిచారన్నారు. పర్యావరణ ఉద్యమాల చరిత్రలో, మొట్ట మొదటి సారిగా చెట్లను కౌగిలించుకోవడం, వాటి రక్షణ కోసం అనే వ్యూహాన్ని అమలు చేస్తారని అన్నారు..

వి ఎస్ కృష్ణా కాలేజ్ బోటనీ లెక్చరర్, హరిత కృష్ణ ఎకో క్లబ్ కోఆర్డినేటర్ అయిన డాక్టర్ ఎస్ పద్మావతి మాట్లాడుతూ చిప్కో ఉద్యమం విషయానికి వస్తె 1973లో చమోలి జిల్లా ఉత్తరాఖండ్ లోని గోపేశ్వర్‌లో 300 వృక్షాలను నరికేందుకు చూడగా ఆయా గ్రామాల ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైందన్నారు. ఒక్కొక్కరూ ఒక్కో చెట్టును ఆలింగనం చేసుకొని చెట్లను నరకాలనుకుంటే వాటితోపాటు మమ్మల్నీ నరకండి అని హెచ్చరించారని పేర్కొన్నారు. దాంతో అక్కడ అడవి కాపాడబడిందన్నారు.

సమత డిగ్రీ కళాశాల బోటనీ లెక్చరర్ డాక్టర్ రాజా ప్రవీణ మాట్లాడుతూ 140 ఏళ్ల మహావృక్షానికి రాఖీ కట్టడం ద్వారా రేపటి తరాన్ని పర్యావరణం పట్ల జాగృతం చేసిన వాళ్ళ అవుతామన్నారు. దేశ వ్యాప్తంగా ప్రజలను చైతన్య వంతులు చేయాలని కోరారు. తాము విద్యార్థులతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోంది అన్నారు.

రైటర్స్ అకాడమీ వ్యవస్థాపకులు లీడర్ రమణమూర్తి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పది మొక్కలు నాటి పెంచాలని కోరారు. ప్రతి ఏటా వృక్షాబంధన్ కార్యక్రమం లో పాల్గొనడం తనకు ఆనందంగా ఉందని అన్నారు. 200 మంది విద్యార్థులను తీసుకుని భాగస్వాములు చేయడం చాలా అవసరం, భవిష్యత్తు తరాలకు ఉపయోగం అన్నారు.

వనమాలి గార్డనింగ్ ఫ్రెండ్స్ ప్రతినిధి మళ్ళా సరిత మాట్లాడుతూ భారతదేశంలోని రాజస్థాన్ రాష్ట్రంలో పిప్లాంత్రి అనె గ్రామంలో ఆడపిల్ల పుట్టిన ప్రతిసారి 111 చెట్లను నాటి



వేడుకలు జరుపుకుంటారన్నారు. ఇది ఆడ పిల్లల భ్రూణ హత్యలు ఆపడానికి శ్యామ్ సుందర్ పలివాల్ అనే వ్యక్తి 2006లో ప్రారంభించారని వివరించారు. ఆయన చేసిన ప్రయత్నం విజయవంతం అయ్యింది. ఆడపిల్ల పుట్టిన తల్లిదండ్రులు మొక్కలు నాటితే, పంచాయతీ వారు ఆడబిడ్డకు ఫిక్స్డ్ డిపాజిట్ ఖాతా తెరుస్తారని వివరించారు.అంతే కాదు తల్లిదండ్రులు కూడా మొక్కలు పెరిగే వరకు వాటిని పెంచి, అఫిడవిట్‌పై సంతకం చేయాలి. 18 ఏళ్ల లోపు తమ కూతుళ్లకు పెళ్లి చేయబోమని, తమ కుటుంబంలో ఎవరూ భ్రూణ హత్యలకు పాల్పడరాదని చెప్పారు. ఆడపిల్లల కోసం చేపట్టిన ఈ కార్యక్రమం ఎనిమిదేళ్లలో 2,86,000 చెట్లను నాటి పెంచేలా చేసిందన్నారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థులు , వనమాలి గార్డనర్స్ ప్రకృతి ఆధారిత వ్యవసాయదారుల సంఘం అధ్యక్షులు దాంట్లో సుబ్రహ్మణ్య వర్మకు, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం కు విత్తనాలతో చేసిన రాఖీలు కట్టి అభినందనలు తెలిపారు.అనంతరం వనమాలి సంస్థ ప్రతినిధులు అరుణ, రమాదేవి, శుభారమ తదితరులు, పోలక్స్ స్కూల్ ఉపాధ్యాయులు ప్రసన్న కుమార్, లిఖిత, రజియా , విఎస్ కృష్ణా కాలేజ్ బోటనీ లెక్చరర్ డాక్టర్ పుష్పలత , గ్రీన్ క్లైమేట్ టీం వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం, కోఆర్డినేటర్లు రాజేశ్వరి,కృష్ణకుమారి తదితరులు పాల్గొని మాట్లాడారు.

## విద్యా వ్యవస్థను మెరుగుపరిచేందుకు జీవో నెంబర్ 117 రద్దు చేయాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 1 తేదీన సామాజిక పెన్షన్ తో పాటు ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లకు డి ఏ తో కూడిన జీతాన్ని అన్న మాట ప్రకారం విడుదల చేయడం అభినందనీయం అని మాజీ శాసనమండలి సభ్యులు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు అన్నారు.విద్యా వ్యవస్థను సర్వనాశనం చేసి పేద విద్యార్థులకు దూరం చేసిన జీవో నెంబర్ 117న రద్దు చేసి మధ్యతరగతి విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో స్వేచ్ఛగా చదువుకునే భాగ్యాన్ని కూటమి ప్రభుత్వం చొరవ తీసుకోవాలని శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ పార్లిమెంట్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర విశ్రాంతి ఉపాధ్యాల సంఘం కార్యదర్శి బుద్ధ కాశి విశ్వేశ్వర రావు, అనకాపల్లి జిల్లా నొబుల్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కాండ్రేగుల సత్యనారాయణ సదరు డిమాండ్ల ను నాగ జగదీష్ కు సమర్పించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి సమర్పించి వివిధ సమస్యలను పరిస్కారం అయ్యే విదంగా తన వంతు కృషి చేస్తానని నాగ జగదీష్ అన్నారు. 117 జీవోను రద్దు చేసి పేద విద్యార్థులను కాపాడాలని నాగ జగదీష్ ప్రభుత్వాన్ని కోరారు. జగన్మోహన్ రెడ్డి అనాలోచిత పాలన వలన సుమారు 5 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల కు చదువుకు దూరం అయ్యారని, ప్రైమరీ పాఠశాలలో సమీప ఉన్నత పాఠశాలకు విలీనం చేయడం వలన విద్యా వ్యవస్థకు తూట్లు పడ్డాయి అన్నారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఒకే సిలబస్ ఒకే పరీక్ష విధానాన్ని అమలు చేయాలని ఉపాధ్యాయులను బోధన నేతర పనుల నుండి తప్పించి యాప్ల గోల లేకుండా స్వేచ్ఛగా పాఠ్య బోధన చేసే విధంగా ఉపాధ్యాయులకు స్వేచ్ఛ ఉండాలని ఎటువంటి ఒత్తిడికి ఉపాధ్యాయులను గురి కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. జగన్ రెడ్డి పాలనలో సిపిఎస్ తదితర ఉపాధ్యాయులపై విధించిన అక్రమ కేసులను రద్దు చేయాలని కోరారు. విద్యార్థి యొక్క సగటు హాజరును పరిగణలోకి తీసుకొని ప్రతి నెల అమ్మబడి నిధులు జమ చేస్తే అటు ప్రభుత్వం ఇటు విద్యార్థులకు తల్లిదండ్రులకు ప్రయోజనకరంగా ఉంటుం దని విద్యావ్యవస్థ పటిష్టంగా ఉంటుందని అన్నారు.

# పిరబంద పి.వి. టీ.జి గ్రామానికి తక్షణమే నూతన పాఠశాల భవన్ నిర్మించాలి



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** పిరిబంద ఆదివాసీ పి వి.టీ.జి గ్రామానికి నూతన పాఠశాల భవనం మంజూరు చేసి చదువు కోవడానికి అవకాశం కల్పించండి మహాప్రభో అని ప్రభుత్వానికి రెండు చేతులు ఎత్తి మోకాళ్ళతో తల్లి తండ్రులు పిల్లలు కలిసి వినూత్నంగ నిరసన చేస్తున్న విద్యార్థులు ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం మండల అధ్యక్షులు గత్తుం బుజ్జి బాబు మాట్లాడుతూ అరకు వేలి మండలం సుంకర మెట్ట పంచాయతీ పిరిబంద గ్రామంలో 75 పి.వి.టీ. జి కుటుంబాలు నివసిస్తున్నారు. ఈ గ్రామంలో 30 మంది పిల్లలు ఉన్నారు. 2022 సంవత్సరంలో తుపాను వర్షాలకు పాత భవన కూలిపోయింది.ఇదే విషయమై గతంలో స్పందన కార్యక్రమంలో అనేక సార్లు గ్రామ సర్పంచ్ కలెక్టర్ గారికి పిర్యాదు చేయడం జరిగింది. అయిన ఎటువంటి స్పందన లేదు. ప్రస్తుతం రేకు షెడ్డు లో పిల్లలకు తరగతులు నిర్వహిస్తున్నారు. వర్ష కాలం వస్తే షెడ్డు మొత్తం నీళ్లు లోపలికి వస్తున్నాయి. చలికాలం చలి కు పిల్లలు తరగతి గదిలో కూర్చోవాలి అంటేనే భయ పడుతున్నారు. ఆరు బయట తరగతులు నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.

గత ప్రభుత్వానికి ఎన్ని సార్లు విన్నవించిన పిరిబంద గ్రామానికి పాఠశాల భవనం మంజూరు కాలేదు.ప్రస్తుతం నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం అయిన స్పందించి పి.వి.టీ.జి గ్రామానికి పాఠశాల భవనం మంజూరు చేసి గిరిజన పి.వి. టీ.జి విద్యార్థులకు చదువుకోవడానికి బిల్డింగ్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమం ఆదివాసీ గిరిజన సంఘం మండల నాయకులు పి.నాని బాబు సుంకర మెట్టు సర్పంచ్ గెమ్మెల చిన్న బాబు గ్రామస్తులు శారదా, నర్సమ్మ,అరషా పిల్లల తల్లి దండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభోగంగా సీతారామ కళ్యాణం



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామ నారాయణం ప్రాంగణంలో సీతారామ కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది .పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకొని శని వారం ఉదయం దేవాలయం అర్చకులు చాణక్య ,శ్రీహర్ష, తేజల ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ సీతారాములకు పం చామృత అభిషేకాలు ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం కన్నుల పండుగగా సీతారామ కళ్యాణం గావించారు .ఈ ఉత్సవంలో ఎన్ సి ఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్ , నీరజవల్లి దంపతులు, నారాయణం సీతారామయ్య,పద్మశ్రీ,భక్తులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆదివాసీ వారోత్సవాలను విజయవంతం చెయ్యండి!

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రపంచ ఆదివాసీ హక్కుల పరిరక్షణ దినోత్సవం సందర్భంగా ఈ నెల 9వ తేదీ నుంచి 15వ తేదీ వరకు జరగనున్న ప్రపంచ ఆదివాసీ వారోత్సవాలను విజయవంతం చెయ్యాలని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోరాబు సత్యన్నారాయణ పిలుపు నిచ్చారు. నగరంలోని ఎంవిపి కాలని గిరిజన భవన్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా, రాజకీయ పరంగా అన్ని రంగాల్లో తీవ్రంగా వెనుకపడ్డ ఆదివాసీ గిరిజనులు సమైఖ్యంగా పోరాడి తమ హక్కులు సాధించుకుని వాటిని నిలుపుకోవాలని ఆయన కోరారు. తమ సమస్యలు, సాధక బాధకాలను ఈ నెల 9వ తేదీ నుంచి 15వ తేదీ వరకు



నిర్వహించ నున్న ఈ వారోత్సవాల్లో కూలంకుషంగా చర్చించి తగు నిర్ణయాలు, తీర్మానాలు చేస్తామన్నారు. కేంద్రంలోని, రాష్ట్రంలోని ఎన్డీయే ప్రభుత్వాలు ఆదివాసీ గిరిజన వ్యతిరేఖ నిర్ణయాలు తీసుకుంటూ తమను తీవ్రంగా నష్ట పరుస్తున్నాయని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో గిరిజన విశ్వవిద్యాలయం నెలకొల్పుతామని హామీ ఇచ్చి, ఇంతవరకు నెరవేర్చలేదన్నారు. దీనికి సుమారు 1100 కోట్లు రూపాయల వరకు అవసరమవ్వగా ప్రతి బడ్జెట్లోనూ 3 కోట్లు, లేదా 4 కోట్లు రూపాయలు మాత్రమే కేటాయిస్తున్నారని విమర్శించారు. పలు ప్రభత్వ రంగ సంస్థలను ప్రయివేటు పరం చేస్తున్నందువల్ల తాము ఉద్యోగావకాశాలను కోల్పోతున్నామని ఆయన అవేదన వ్యక్తం చేశారు. ఈ విలేఖరుల సామావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి రూడ సత్తా రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ డిప్పల సాంబ మూర్తి, కార్యాలయపు కార్యదర్శి సరమండ గీత, శోభన్ కుమార్, డి.పి.శేఖర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# महिलाओं को खुशखबरी

आंध्र प्रदेश के मुख्यमंत्री नारा चंद्रबाबू नायडू ने महिलाओं को खुशखबरी दी। राज्य भर में अधिक से अधिक महिला छात्रावास उपलब्ध कराने का आदेश दिया गया। अधिकारियों को सलाह दी गई कि राज्य में कर्मचारियों के लिए जहां भी आवश्यक हो, महिला छात्रावास स्थापित किए जाएं। मुख्यमंत्री ने सचिवालय में महिला एवं बाल कल्याण विभाग के अधिकारियों के साथ समीक्षा की। कई अहम मुद्दों पर चर्चा हुई। अधिकारियों ने सीएम को बताया कि वे राज्य के जिला केंद्रों और निगम स्तर पर 100 छात्रावास स्थापित करने के लिए कदम उठा रहे हैं। हालाँकि, कर्मचारियों की संख्या के आधार पर, यदि आवश्यक हो तो संभाग स्तर पर छात्रावास स्थापित किए जाने चाहिए। चंद्रबाबू ने यह सुनिश्चित करने का सुझाव दिया कि छात्रावासों के पास बाल देखभाल केंद्र हों।

महिला छात्रावास भवनों को पहले सरकार द्वारा किराए पर लिया जाता है और उनका रखरखाव किया जाता है। इन्हें सरकारी और निजी क्षेत्र की भागीदारी के साथ स्वयंसेवी संगठनों के सहयोग से जारी रखा जाएगा। मुख्यमंत्री ने अधिकारियों को इन छात्रावासों के संबंध में एक रिपोर्ट तैयार करने का निर्देश दिया। प्रदेश भर के मिनी आंगनवाडी



केन्द्रों की समीक्षा की गई। आदिवासी क्षेत्रों में जहां अनुसूचित जाति की आबादी अधिक है, वहां आंगनवाड़ी केंद्रों को उन्नत किया जाना चाहिए। मुख्यमंत्री ने अधिकारियों को आवश्यकता पड़ने पर दानदाताओं के माध्यम से आंगनबाडी केन्द्रों को विकसित करने के कार्यक्रम को फिर से लागू करने का निर्देश दिया।

मुख्यमंत्री ने बच्चों के लिए पोषण योजनाओं के साथ-साथ गर्भवती एवं धात्री महिलाओं के लिए संचालित योजनाओं की जानकारी ली। उन्होंने बालामृतम, अमृतहस्तम, बाला संजीवनी, गोरुमुद्दा, गिरि गोरुमुद्दा जैसी योजनाओं की समीक्षा की, जो पिछली टीडीपी सरकार के दौरान लागू।

# स्पेशल डीजी पर भी गिरी गाज





नई दिल्ली : गृह मंत्रालय ने निगम के महानिदेशक अल्बर्ट अग्रवाल के खिलाफ बड़ी कार्रवाई की है और उनका पैड हटा दिया गया है। वहीं, बीएसएफ के स्पेशल डिजी नायब खुरानिया को भी ओडिसा कैडर में वापस भेज दिया गया है। जबकि अल्बर्ट अग्रवाल को उनके मूल कैडर केरल में वापस भेज दिया गया है।

बीएसएफ चीफ को पद से हटाया गया, स्पेशल डीजी को भी सजा जम्मू-कश्मीर में एक पनडुब्बी को लेकर भारत सरकार की यह सबसे बड़ी पनडुब्बी कार्रवाई है। इसके अलावा पंजाब सेक्टर से लगातार हो रही इम्युनिटी में प्रभावशाली अभिनय ना कर पाना भी इस एक्शन की बड़ी वजह बन रही है। पिछले कई प्राचीनों में ऐसा पहली बार हुआ है, जब 2 वयोवृद्धतम अधिकारियों को इस तरह से निकाला गया है, जो किसी सैनिक अर्ध सेनाओं का नेतृत्व कर रहे थे। जानकारी के मुताबिक जल्द ही नए अधिकारियों की सलाह की जाएगी।

डीजी पोर्टफोलियो पोर्टफोलियो के अधिकारी 1989 बैच के केरल कैडर के अधिकारी हैं, जबकि खुरा. निया 1990 के बैच के ओडिशा कैडर के अधिकारी हैं। अग्रवाल ने पिछले साल जून में सीमा सुरक्षा बल के प्रमुखों पर कब्जा कर लिया था। वहीं, खुरानिया विशेष कारखाने (पश्चिम) के रूप में पाकिस्तान सीमा पर सेना का नेतृत्व कर रहे थे। कैबिनेट की संस्था समिति (एसीसी) द्वारा जारी अलग-अलग दस्तावेजों में कहा गया है कि उन्हें ष्तत्काल प्रभाव सेष ष्समय से पहले वापस भेजा जा रहा है।

## यामिनी कृष्णमूर्ति का निधन



दिल्ली : लोकप्रिय भरतनाट्यम और कुचिपुड़ी नृत्यांगना यामिनी कृष्णमूर्ति (84) का निधन हो गया है। वह पिछले कुछ समय से वृद्धावस्था संबंधी बीमारियों से पीड़ित थीं। दिल्ली के अपोलो अस्पताल में इलाज के दौरान उन्होंने शनिवार को अंतिम सांस ली। 1940 में आंध्र प्रदेश के मदनपल्ले में जन्म। यामिनी को केंद्र सरकार ने 1968 में पद्मश्री, 2001 में पद्म भूषण और 2016 में पद्म विभूषण से सम्मानित किया था। अतीत में, उन्होंने तिथि की दरबारी नर्तकी के रूप में भी काम किया था। दिल्ली में श्यामिनी स्कूल ऑफ डांस की स्थापना की और कई युवाओं को भरत नाट्यम और कुचिपुड़ी नृत्य में प्रशिक्षित किया। ए पैशन फॉर डांस नामक पुस्तक लिखी।

## सुप्रीम कोर्ट के फैसले के खिलाफ संघर्ष

पेंदुर्ती : मलामहानाडु राज्य के आधिकारिक प्रतिनिधि मदासु दरेंद्र ने फोन किया। पेंदुर्ती में अंबेडकर की प्रतिमा पर लोगों ने पुष्पांजलि अर्पित की। काला फीता बांधकर विरोध प्रदर्शन कार्यक्रम आयोजित किया गया। बाद में उन्होंने मीडिया से कहा कि वर्गीकरण पर सुप्रीम कोर्ट का फैसला संविधान के खिलाफ है। अनुच्छेद




341 को लेकर बीजेपी मोदी ने जो स्क्रिप्ट दी थी, उसमें वर्गीकरण के पक्ष में फैसला सुनाया गया। भाजपा, एक्सडीए, कांग्रेस और यूपीए के राजनीतिक हितों के लिए यह अपमानजनक है कि सुप्रीम कोर्ट ने इसी के अनुरूप यह फैसला दिया है। उन्होंने प्रस्ताव दिया कि 2004 में संविधान पीठ के फैसले के प्रावधानों के अनुसार राज्यों को वर्गीकरण करने का अधिकार नहीं है, लेकिन आज उन्होंने संविधान के खिलाफ फैसला दिया है और अदालत के स्तर को गिरा दिया है। उन्होंने कहा कि मलाला के वोटों से कांग्रेस के रेवंत रेड्डी सत्ता में क्यों आए, इस पर गंभीरता से विश्वासघात करना शर्म की बात है। मेरे माला भाइयों ने इस महीने की 29 तारीख को एससी वर्गीकरण के विरोध में कांग्रेस और जीएलपी प्रतिनिधियों के घरों को घेरकर बड़े पैमाने पर विरोध प्रदर्शन का आह्वान किया है। इस कार्यक्रम में मरानु वरिंदरा राज्य अधिकारी मंतेना अप्पाराव, गोला ईश्वर राव, मुव्वला रमना, बी विष्णु काक. रा नूकराजू और अन्य ने भाग लिया।

## सिनेहीरो मोहनलाल ने वायनाड के पीड़ितों को 3 करोड़ रुपये का दान दिया..



वायनाड हादसे के पीड़ितों की मदद के लिए हीरो मोहनलाल खुद आगे आए। वह प्रादेशिक सेना के बेस कैम्प तक पहुंच गये। मोहनलाल, जो प्रादेशिक सेना में लेफ्टिनेंट कल्नल हैं, ने आपदा क्षेत्र का दौरा किया और सैनिकों से मुलाकात की। उन्होंने कहा कि वह पीड़ितों के पुनर्वास के लिए 3 करोड़ रुपये का दान दे रहे हैं।



वाईसीपी में नंबर दो की हैसियत से चल रहे विजयसाई रेड्डी ने हाल ही में केंद्रीय गृह मंत्री अमित शाह से मुलाकात की थी। लेकिन पिछले हफ्ते यह तीसरी बार है जब विजयसाई रेड्डी ने गृह मंत्री अमित शाह से मुलाकात की है. अमित शाह से मुलाकात का कारण तो पता नहीं, लेकिन अफवाहें चल रही हैं। उन अफवाहों का सार यह है कि विजयसाई रेड्डी भाजपा में शामिल होंगे।

**राशन वितरण वाहनों पर मंत्री नाडेंडला मनोहर की सनसनीखेज टिप्पणी**



सड़क के अंत में गाड़ी लगाकर ही बांटा गया चावल – मंत्री नाडेंडला मनोहर

सीएम चंद्रबाबू की नागरिक आपूर्ति विभाग की समीक्षा के दौरान, राशन चावल वितरण वाहनों – एमडीआई पर एक प्रमुख चर्चा हुई। मंत्री नाडेंडला मनोहर और वरिष्ठ अधिकारियों ने कहा कि एमडीयू वाहनों से कोई फायदा नहीं बल्कि नुकसान है। उन्होंने कहा कि संभावना है कि सरकार जल्द ही एमडीआई रद्द करने का फैसला लेगी। सीएम ने कहा कि उन्हें इस समस्या का समाधान कैसे करना चाहिए, इस पर काम करना चाहिए क्योंकि एमडीयू वाहनों का भुगतान अभी तक नहीं किया गया है। उन्होंने कहा कि घर-घर चावल पहुंचाने की व्यवस्था दोषपूर्ण है कि इन वाहनों के माध्यम से राज्य में कहीं भी राशन की डोर-टू-डोर डिलीवरी नहीं की गई है। सड़क के आखिर में गाड़ी लगाकर ही बांटा जाता था चावल। अधिकारियों ने बताया कि पिछली सरकार ने राशन डोर डिलीवरी के नाम पर 1844 करोड़ रुपये की लागत से 9260 गाड़ियां खरीदी थीं। समीक्षा बैठक में मंत्री नादेंदला मनोहर ने कहा कि चावल तस्करी के लिए राशन चावल परिवहन वाहनों का भी उपयोग किया जा रहा है। सीएम चंद्रबाबू ने कहा कि राशन डीलरों का उपयोग कैसे किया जाए इस मुद्दे पर जल्द ही एक बैठक करेंगे। किसानों को बिना किसी असुविधा के अनाज संग्रहण व्यवस्था में आमूल-चूल परिवर्तन करने का निर्णय लिया गया है। सीएम ने मंत्रियों और अधिकारियों को नागरिक आपूर्ति, कृषि और विपणन विभागों के समन्वय के माध्यम से आवश्यक वस्तुओं को उपलब्ध रखने के निर्देश जारी किए हैं। 2019 तक, नागरिक आपूर्ति विभाग का कर्ज 21,622 करोड़ रुपये था, पांच वर्षों में, वाईसीपी सरकार ने उन कर्ज को घटाकर मुख्यमंत्री ने कहा कि इसे 41550 करोड़ तक पहुंचाया गया है। चंद्रबाबू ने कहा कि राशन दुकाना. के माध्यम से विभिन्न प्रकार के सामान उपलब्ध कराने की योजना तैयार की जानी चाहिए।

## 100 दिन में 71,000 मकानों का स्टेज अपडेशन किया जाए



विशाखापट्टनम : जिलाधिकारी एम.एन. ने कहा कि केन्द्र एवं राज्य सरकार की आकांक्षाओं के अनुरूप आवासों का निर्माण कराया जाये, 100 दिवसीय योजना के तहत 71,133 आवासों का स्टेज अपग्रेडेशन किया जाये, इसके लिए आवास विभाग के अधिकारियों से जिला स्तर से लेकर मैदानी स्तर तक कड़ी मेहनत की जाए। हरेंधीरा प्रसाद ने कहा. आवास विभाग की पीडी डी अखिल व अन्य अधिकारियों ने शुक्रवार की शाम समाहरणालय सभाकक्ष में जिले के शहरी व ग्रामीण लेआउट में कराये गये आवास निर्माण व उनकी प्रगति पर समीक्षा बैठक की. कई विषयों पर विस्तार से चर्चा हुई. अधिकारियों से लेजपुट्स की ताजा स्थिति के बारे में पूछा गया. इसी क्रम में आवास विभाग के पीडी ने एक प्रेजेंटेशन देकर आवासों के लेआउट और निर्माण की प्रगति की स्थिति बताई. उन्होंने बताया कि ग्रामीण क्षेत्र में 138 लेआउट और शहरी क्षेत्र में 64 लेआउट हैं, 1.39 लाख घर आवंटित किए गए हैं और 1.29 घर स्वीकृत किए गए हैं। उनमें से 23,995 ने सभी चरणों का काम पूरा कर लिया है

उन्होंने कहा कि मकान हैं और बाकी दूसरे चरण में हैं. इस अवसर पर जिला कलक्टर ने सुझाव दिया कि सभी को सरकार की गाइडलाइन के अनुरूप 100 दिवसीय योजना बनाकर कार्य करना चाहिए। उन्होंने कहा कि मन की पवित्रता से कार्य करते हुए निर्धारित लक्ष्य तक पहुंचना चाहिए। 100 दिनों के लिए 71,133 घरों का मंचन किया जाना चाहिए, 4,100 घरों को क्लब स्तर तक लाया जाना चाहिए और 11,450 घरों को पूरा किया जाना चाहिए।

उन्होंने एकाधिकारियो व लाभुकों से बात कर एक सप्ताह के अंदर सभी लेआउट पर काम शुरू करने का आदेश दिया. 10 अगस्त से दैनिक प्रगति पर रिपोर्ट प्रस्तुत करने और आंतरिक समीक्षा करने का सुझाव दिया गया है। उन्होंने कहा कि लाभार्थियों को जियो टैगिंग प्रक्रिया के प्रबंधन के लिए अधिकारियों और कर्मचारियों को आना चाहिए और सहयोग करना चाहिए। बैठक में उन्होंने कहा कि यदि रुचि नहीं है तो जमीन मालिकों से एक बार और बात कर काम शुरू कराएं और यदि कोई समस्या हो तो उनके संज्ञान में लायें।

अधिकारियों, कर्मचारियों और विभिन्न निरीक्षकों ने आवास निर्माण की गुणवत्ता को उच्च प्राथमिकता दी है। सूझबूझ से काम लेने की सलाह दी जाती है। उन्होंने आवास विभाग के अधिकारियों से कहा कि वे रेत की आपूर्ति के संबंध में संबंधित अधिकारियों से कहेंगे कि लेआउट के अनुसार आवश्यक इंडेंट बनाये जाएं. बैठक में आवास निर्माण विभाग पीडी डी. अखिला, ईई सत्यनारायण, डीईएस रामकृष्ण, सूर्यप्रकाश, सीताराम, एई सूर्यप्रकाश राव, अन्य एई, कार्य निरीक्षक और अन्य ने भाग लिया।

**विज्ञापन के लिए**
न्यायालय नोटिस,नाम सुधार,निविधा अधिसूचना,अनूदित कार्य,अन्य,संपर्क के लिए–
– टी शिरीषा, संपादक,
मोबाइल : 9948749799

# వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ విద్యార్థులకు కన్సర్న్ సంస్థ స్కూల్ బ్యాగులు వితరణ





**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కొమ్మాదిలో ఉన్న జోస్ ఎవేన్యూ లో కన్సర్న్ సంస్థ మధురవాడ జోన్ లో ఉన్న వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ పరిధిలో ఉన్న పేద విద్యార్థులు 60 మందికి స్కూల్ బ్యాగులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమము ప్రారంభిస్తూ కన్సర్న్ మేనేజింగ్ ట్రస్టీ డా.పి.కె. జోస్ మాట్లాడుతూ సంస్థ ద్వారా నాణ్యమైన విద్యను అందించే ఉద్దేశ్యంతో కాంపైన్ చేస్తున్నాము. అందులో భాగంగా బ్యాగ్ లు, ల్యాప్టాప్ లు, పాటశాల భవనాల రిపేర్లు వంటి కార్యక్రమాలు చేస్తున్నాము. అలాగే సంస్థ ద్వారా మహిళల కు డ్రైవింగ్, టైలరింగ్ శిక్షణ ఇప్పిస్తున్నాము అన్నారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చదువుతో పాటు ఎదో ఒక అంశంలో నైపుణ్యాన్ని కూడా పెంపొందించుకోవాలి. అలా జరిగినప్పుడే మీ కాళ్ళ మీద వాళ్ళు నిలబడగలరు అని తెలియజేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె. మంగపతి గారు మాట్లాడుతూ ఎంత కష్టమైనా ఈ వయసులో చదువుకుంటేనే మనం మనకి సమాజానికి కూడా ఉపయోగపడతామనే విషయాన్ని తెలియజేశారు. అదేవిధంగా సీనియర్ సిటిజను 94 సంవత్సరాల వయసు భాస్కర దేవి గారు, ఆంధ్ర యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ మాట్లాడుతూ తనకి 13 సంవత్సరాలకే బాల్య వివాహం జరిగిన పోట్లాడి ఓపెన్ స్కూల్లో చదువుతూ కాలేజి చదువు పూర్తి చేసి ప్రొఫెసర్ స్థాయికి ఎదిగాను అంటే కారణం చదవాలనే పట్టుదల, ముఖ్యంగా ఆడపిల్లలు చదువుకోవాలి చదువుతో పాటు సమాజం పట్ల అవగాహన పెంచుకొని ధైర్యంగా ముందుకు వెళ్లగలుగుతారని అన్నారు. వి.సి.సి వ్యవస్థాపకులు డాక్టర్ కె. రమాప్రభ మాట్లాడుతూ మధురవాడ జోన్ లో 17 క్లబ్స్ ఉన్నాయి, నివాస ప్రాంతాలలో నిర్వహిస్తున్న ఈ క్లబ్బుల్లో పిల్లలకు బాల్యం నుంచే విలువలతో కూడిన వివిధ అంశాలను తెలియజేస్తూ, ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నాము, అటువంటి వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ పిల్లలకి సహకారాన్ని అందించిన కన్సర్న్ సంస్థ డాక్టర్ జోస్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు కలిసి నిర్వహించాలని అందుకు సహకారం అందించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కె 2, కె 1 కాలనీలు, మారికవలస, పరదేశి పాలెం, కొమ్మాది, శారదా నగర్, అయ్యప్ప నగర్ నుంచి ఎంపిక చేసిన ఎల్కేజీ నుంచి డిగ్రీ వరకు ఉన్న విద్యార్థులకు బ్యాగులు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో విసిసి జోన్ కన్వీనర్ డి.కొండమ్మ, ఉపాధ్యక్షురాలు డి. శైలజ, ఐద్వా నాయకులు భారతి, పద్మ, పుష్ప విసిసి వాలంటీర్స్ దేవి, తేజ, వాసవి, మౌనిక, సుస్మిత, లలిత, లీల పాల్గొన్నారు.

# విడిఎస్‌సిడబ్ల్యూఎ కార్యాలయంలో సీనియర్ సిటీజన్స్ కోసం గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సెల్ ప్రారంభోత్సవం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విడిఎస్‌సిడబ్ల్యూఎ కార్యాలయంలో సీనియర్ సిటిజన్స్ కోసం గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సెల్ ప్రారంభోత్సవం జరిగింది. శ్రీ సన్యాసిరావు రిటైర్డ్ జడ్జి, అద్వయి భారతి నేతృత్వంలో మూడు కేసులు విచారణకు వచ్చాయి. న్యాయ నిపుణులు ఇచ్చిన సలహాతో ఖాతాదారులు సంతృప్తి చెందారు. తదుపరి విచారణ ఆగస్టు 9న జరగనుంది. విడిఎస్‌సిడబ్ల్యూఎ తరపున వారిద్దరికీ నా ప్రగాఢ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

# పౌష్టిక విలువలతో కూడిన భోజనం అందించాలి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు పౌష్టిక విలువ లతో కూడిన ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ నిర్వాహకులను ఆదేశించారు. శనివారం ఉదయం వన్ టౌన్ (పాత పోస్టాఫీస్) పరిధిలోని జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల తనిఖీలో భాగంగా పిల్లల హాజరు పట్టీలను, అక్కడ మధ్యాహ్నం భోజన పథకం అమలు తీరును కలెక్టర్ పరిశీలించారు. పిల్లలకు పెట్టే భోజనం నాణ్యతను పరిశీలించి, రుచి చూశారు. అనంతరం విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, పౌష్టిక విలువలు కలిగిన భోజనాన్ని సమకూర్చాలని,

నిర్ణీత సమయానికి అందజేయాలని సూచించారు. ప్రభుత్వ లక్ష్యం కూడా అదేనని కలెక్టర్ గుర్తుచేశారు. కాసేపు వివిధ తరగతుల విద్యార్థులతో మమేకమైన ఆయన అక్కడ అందుతున్న విద్య గురించి, ఇతర సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులందరూ బాగా చదువుకుని, ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల పరిసరాలను, అక్కడ పరిస్థితులను గమనించి, ప్రధాన ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.



# ఎన్నికల కోడ్ కారణంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉమ్మడి విశాఖపట్నం స్థానిక సంస్థల నియోజకవర్గం నుండి రాష్ట్ర శాసనమండలి స్థానాన్ని భర్తీ చేయుటకై భారత ఎన్నికల సంఘం వారు షెడ్యూల్ ను జులై, 30వ తేదీన విడుదల చేసియున్నారు. సదరు షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్, 6వ తేదీ వరకు ఎన్నికలకు సంబంధించి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నందున, తేదీ 05-08-2024న జరగవలసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పిజిఆర్ఎస్) రద్దు పరచినట్లు జిల్లా రెవెన్యూ అధికారి వై.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజలు గమనించి సహకరించవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. మరలా ఎన్నికల కోడ్ ముగిసిన తరువాత ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) నిర్వహిస్తామని తెలిపారు.

# డాక్టర్ కందుల ఆధ్వర్యంలో జోరుగా సాగుతున్న జనసేన సభ్యత్వ నమోదు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన నాయకులు 32 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు ఆధ్వర్యంలో శనివారం జనసేన సభ్యత నమోదు కార్యక్రమం జరిగింది.

32 వ వార్డులో జరిగిన ఈ కార్యక్రమంలో సభ్యత్వ నమోదు చేయడం జరిగింది.

ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ

జనసేన పార్టీ సభ్యత్వ నమోదు చేసుకున్న వారికి చాలా బెనిఫిట్స్ ఉన్నాయని చెప్పారు.

ఇందులో ప్రధానంగా ఐదు లక్షల ప్రమాద బీమా సౌకర్యం కూడా ఉంటుందని తెలియజేశారు.

తాము చేపట్టని ఈ కార్యక్రమం జోరుగా కొనసాగుతుందని వెల్లడించారు.

ఇంకా రెండు రోజులు గడువు ఉన్నందువల్ల మరింత ఎక్కువ మందికి పార్టీ సభ్యత్వ నమోదు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

ఇప్పటికే దక్షిణ నియోజకవర్గం లో జనసేన పార్టీ పటిష్టంగా ఉందని అన్నారు.

32 వార్డులో కూడా జనసేన పార్టీ మరింత బలోపేతం చేయడానికి ఎంతో కృషి చేయడం జరిగిందన్నారు.

కూటమి ప్రభుత్వం హయాంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ప్రభుత్వం అధికారం చేపట్టి నప్పటినుంచి

ఇప్పటివరకు రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిరాటంకంగా కొనసాగాలని వెల్లడించారు.

జనసేన అధినేత,

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు.

ఆయన స్ఫూర్తితో జనసేన నాయకులు, కార్యకర్తలు పనిచేస్తున్నారని అన్నారు.

జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా కొనసాగుతుందని చెప్పారు. విశాఖ దక్షిణ నియోజకవర్గంలో కూడా జోరుగా సాగుతుందని వెల్లడించారు.

చాలా మంది ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పార్టీ సభ్యత్వం తీసుకుంటున్నారని వెల్లడించారు.

32వ వార్డులో కూడా సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో నాగేంద్ర, వై. ఆది బాబు, కుమారి, వాణి, వర, సూర్యకుమారి, కేదార్నాథ్, బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు గ్రీన్ క్లబ్ ఆధ్వర్యంలో విత్తన బంతులు విసిరే కార్యక్రమం.

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక గ్రీన్ క్లబ్ అనకాపల్లి వారి ఆధ్వర్యంలో గ్రీన్ క్లైమేట్ అండ్ వనమాలి గార్డెనర్స్ గ్రూప్ విశాఖపట్నం వారి సహకారంతో కొత్తూరు శ్రీ సత్యనారాయణ స్వామి వారి కొండపైన విత్తన బంతులు విసిరే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రీన్ క్లబ్ వ్యవ స్థాపకులు కొణతాల ఫణి భూషణ్ శ్రీధర్ తెలిపారు. ఈ నెల నాలుగున ఉదయం 8 గంటలకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పర్యావరణ ప్రియులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా శ్రీధర్ కోరారు.






# స్థాయి సంఘం ఎన్నికల బరిలో 20 మంది అభ్యర్థులు ఖరారు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ స్థాయి సంఘం ఎన్నికల బరిలో 20 మంది అభ్యర్థులు కూడా పోటీలో ఉన్నట్లు జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ ఆదేశాల మేరకు అదనపు కమిషనర్ ఎస్.ఎస్.వర్మ శనివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. స్థాయి సంఘం ఎన్నికలకు 20 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారని, ఆగస్టు 3వ తేదీ శనివారం నామినేషన్ ఉపసహరణ సందర్భంగా నామినేషన్ పత్రములను ఎవరూ ఉపసంహరించుకోనందున నామినేషన్ వేసిన 20 మంది అభ్యర్థులు ఎన్నికల పోటీలో ఉన్నారని అదనపు కమిషనర్ తెలిపారు. సంబంధిత అభ్యర్థుల జాబితాను జివిఎంసి ప్రధాన కార్యాలయం నోటీసు బోర్డు నందు ప్రదర్శించడమైనదన్నారు. ఆగస్టు 7, 2024 (బుధవారం) ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని అదే రోజు ఫలితాలు కూడా వెల్లడించడం జరుగునని ఆయన తెలిపారు.






VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258, Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539
Parvathipuram (S.S.Naidu) : 94900 27519 Chintapalli (Srinivas) : 94923 40861 Chodavaram (BVR Murthy) : 81431 22188

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.